అమృతాంజనీవారి
త్రామరమంధు
Amrutanjan RINGWORM OINTMENT
— అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని వ్రణములకు దివ్యామృతము

319483

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 35 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 7-5-1957 Reg. No. M. 1118 6 పేజీలు 7 నయాపైసలు

ఇచ్చంపల్లివద్ద గోదావరిప్రాజెక్టు ప్రాథమిక దర్యాప్తు సమాప్తి

4½ లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశం

రాష్ట్రంలో ఆహార ధాన్యాల ధరలు

శాసనసభలో విరామ తీర్మానం తోసివేత

హైదరాబాదు, మే 6: ఆంధ్ర ప్రదేశ్‌లో ఆహారధాన్యాల ధరలు రోజు రోజుకూ పెరిగిపోతున్నదని చెప్పేమాట అతిశయోక్తి అని కేంద్ర మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ చేసిన ప్రకటనను చర్చించేందు సభ మిగతా కార్యక్రమాన్ని వాయిదా వెయ్యాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పంపించిన విరామ తీర్మానాన్ని ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఇవాళ్ళ తోసివేశారు.

నగరకాంగ్రెసు ఆందోళన

హైదరాబాదు, మే 6. హైదరాబాదులో ఆహారధాన్యాలధరలు విపరీతంగా పెరిగిపోయినందుకు ఆందోళనను ప్రకటిస్తూ నగర కాంగ్రెసుకార్యవర్గం ఇవాళ తీర్మానించింది. ధరలను తగ్గించే ఏర్పాట్లు వెంటనే చేయించవలసినదిగానూ, బాకీదుకాణాల ద్వారా ఆహారధాన్యాలు సక్రమంగా పంపిణీ అయ్యేటు చూడవలసినదిగానూ ప్రభుత్వానికి తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

ఆహారధాన్యాల ధరలు తగ్గేందుకు చేయవలసిన ఏర్పాట్లను అధికారులకు వివరించేందుకు ఒక రాయబారవర్గాన్ని నియమించారు అందులో ఈక్రిందివారు సభ్యులు: శ్రీమతి సీతాయదుపతి, శ్రీయుతులు మీర్ అహమ్మద్ అలీఖాన్, కాత్తూరు నీలయ్యగుప్త, పండిత కరేంద్రజీ, ధరణీధర్ సాంఘీ గారలు.

వివరాల దర్యాప్తుకు ఉత్తర్వు: శాసనసభలో మంత్రి ప్రకటన

హైదరాబాదు, మే 6: ఇచ్చంపల్లివద్ద గోదావరిపై బహుళార్థ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక దర్యాప్తు పూర్తిఅయిందని, తాత్కాలిక అంచనాలనుబట్టి, యీ ప్రాజెక్టువల్ల 4½ లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుందని, 54920 కోట్ల 80 లక్షల ఘనపుటడుగుల నీరును డాము నిల్వచేయగలదని, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, యివాళ శాసనసభలో, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాల్వప్రవాహప్రమాణం 25 వేల క్యూసెక్కులుంటుందని అన్నారు.

ఇక యీ ప్రాజెక్టును వివరంగా దర్యాప్తు చేయడం ప్రారంభమౌతోందని మంత్రి వెల్లడించారు.

శ్రీ వావిలాల ఈ ప్రాజెక్టు యే యే ప్రాంతాలకు ప్రయోజనకారిగా ఉంటుంది?

జవాబు నాగపూరు, విజయవాడ, హైదరాబాదు ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి అందగలదు

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కలుగజేసుకొని యిలా చెప్పారు "ఇంకా వివరమైన పరిశోధన జరగాల్సి ఉన్నది. దీన్ని బహుళార్థ సాధక ప్రాజెక్టు అంటున్నారు మనము తయారు చేసే అంచనాలనుబట్టి ఫలితాలు ఉంటాయి అక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి పరిమితిబట్టి దాని ప్రయోజనాలు వ్యాపిస్తాయి

వావిలాల: ఈ ప్రాజెక్టుకు ఖర్చు ఎంత ఖర్చు అవుతుంది

జవాబు: రు 45 కోట్లు.

చైనా ప్రభుత్వోద్యోగుల, మేధావుల కాయకష్టం

అధికారి మనస్తత్వ నిర్మూలనకు గ్రామప్రాంతాల్లో ఉద్యమం

పెకింగ్, మే 6: చైనాలో, ప్రభుత్వోద్యోగులు, మేధావులు, సైనికాధికారులు, కార్మిక, కర్షకులతోకలసి, యిప్పుడు కొంతకాయకష్టం చేస్తున్నారు.

వివిధ స్థాయిలకు చెందిన నాయకులు అధికారి మన స్తత్వాన్ని వదలి, జనబాహుళ్యంతో, సన్నిహితంగా ఉండాలని యీమధ్య నే, కమ్యూనిస్టుపార్టి కేంద్ర సంఘం, ఆదేశాలు యిచ్చింది పీటిఫలితంగా గ్రామీణ ప్రాంతాలలో బయలుదేరే ఉద్యమానికి యిక వీరందరు పురోగాములు వుతారు

అధికారి మన స్తత్వంపై యీ దాడి నానాటికి తీవ్రమౌతోంది కొన్ని చైనా సంస్థలకిది ప్రాణసంకటంగా తయారైంది చైనాలో యిప్పుడిప్పుడే ప్రారంభమవుతోన్న సంస్కరణోద్యమంలో యీసంస్థల తీవ్రవిమర్శలకు ప్రధానలక్ష్యాలవుతున్నాయి.

మార్క్సిస్టు సిద్ధాంతాలను ముఖ్యంగా నాయకత్వం ప్రజలు-వీటిని గురించి సరియైన పద్ధతిలో ఆలోచనను ప్రోత్సహించి, అవిధంగా సిద్ధాంతి సంబంధమైన కొన్ని చిక్కులు తొలగించడానికి యీ ఉద్యమం బయలుదేరింది. ఇది ఒకసంవత్సరంపాటు సాగి ఉద్యోగ శ్రేణులన్నిటలోనూ, పార్టీ జీవితంలోనూ, పరివ్యాప్త మౌతుంది.

పెకింగ్‌లోనూ, దేశంలో యితర త్రానను, ప్రభుత్వసంస్థలవారు ఈ వారంలోనే సభలు జరుపుతున్నారు. ఈ ఉద్యమాన్ని ఎంతగా నిర్వహించవచ్చో యీ సభలలో చర్చిస్తారు

సెప్టెంబరుదాకా, గ్రామీణ ప్రాంతాల సంస్థలకు, పెద్దఫ్యాక్టరీలకు, విశ్వవిద్యాలయాలకు ఉద్యమం పరిమితమై ఉంటుంది కాని, వసంతఋతువుఆ ప్రాంతాల, పరిపాలనావ్యవస్థలోని ప్రధానాంగాలకు, పార్టీసభ్యులలోనూ వ్యాపిస్తుంది

కృష్ణాపుష్కరం ఏర్పాట్లు

శాసనసభలో ముఖ్యమంత్రివివరణ

హైదరాబాదు, మే 6 —ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ శాసనసభలో శ్రీపుచ్చలపల్లిసుందరయ్య అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానంగా కృష్ణా పుష్కరాల నిమిత్తం ప్రభుత్వం కృష్ణాజిల్లా అధికారి అధ్యక్షుడుగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసిందని ఈ ఏర్పాటు సందర్భంలో ప్రభుత్వం చేయగలిగింది అంతా చేస్తారని చెప్పారు.

ముఖ్యమంత్రి ఇలా అన్నారు.— "పై సంఘానికి లక్షన్నర రూపాయలు మంజూరుచేయమని జిల్లా అధికారి వ్రాశారు. పోలీసుబందోబస్తు ఏర్పాట్లను జిల్లా పోలీసు అధికారి చూస్తున్నారు. ప్రజలకు స్నానాల రేవు ఏర్పాట్లు, పారిశుధ్యం, వైద్యం. రవాణా యేర్పాట్లు జరగవలవు భద్రాచలంలో జరిగిన సంఘటన కూడా జరుగకుండా చర్యతీసుకోమని చెప్పాం."

సుందరయ్య కృష్ణాజిల్లాలో సమర్థంగావుండే స్థలాలు ఏవి అని నిర్ణయించారు.

స: కాలువగెదుబోట్లు. అన్నిచోట్ల ఈ ఏర్పాట్లు చేస్తాం.

ప్రశ్న: కృష్ణా, తుంగభద్ర సంగమం సమీపంలో వున్న అలంపురం మొదలైన స్థలాల్లో ఏర్పాట్లు చేస్తారా?

స పుష్కరం జరిగే ప్రతిచోటా ఆయా జిల్లా అధికార్లనుంచి నివేదికలు తెప్పించి ఏర్పాట్లుచేస్తాం

ప్రశ్న: లక్షన్నర రూపాయలు ఇచ్చే విషయం ఆలోచిస్తున్నామన్నారు పుష్కరం జరిగే జూన్ నెల దగ్గరకి వస్తోంది మరి డబ్బు మంజూరు చేయకపోతే పని ఎల్లా జరుగుతుందికి? ఆలోచిస్తున్నామని చెపుతున్నారు.

స: ప్రభుత్వం నియమించిన సంఘంలో ప్రభుత్వ అధికారులే వున్నందున ఏపనీ డబ్బులేదని ఆగదు గోదావరి పుష్కరాలప్పుడు మూడు లక్షలు ఖర్చయినాయి. ప్రజారోగ్య శాఖాధిపతి వెళ్లిచూసి వచ్చారు. నాలుగు లక్షలైనా ఇస్తాం అన్ని చర్యలు తీసుకోమని చెప్పాం.

ప్రశ్న: అన్ని పార్టీల సహకారం తీసుకుంటారా?

స. శ్రీ విశ్వేశ్వరరావు కూడా

(4 వ పుట చూడుడు)

మోటారు బళ్ళ చట్టం నిబంధనల సవరణ

ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శాసనసభలో వివరణ

హైదరాబాదు, మే 6: 1940 లో అమలులోకివచ్చిన మోటారుబళ్ళ చట్టం నిబంధనలను సముచిత రీతిన సవరించవచ్చునా అనే సమస్య ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఇవాళ శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంలో కార్మికశాఖ మంత్రి వివరించారు.

రోజుకు 9 గంటలకు మించకుండా, లేదా వారానికి 48 గంటలకు మించకుండా పనిచేయించడానికి, లేదా అదనంగా చేసేపనికి అదనంగా వేతనమిచ్చేబదులు మామూలుగా వారంలో ఇచ్చే సెలవుకాక మరోరోజుసెలవు ఇచ్చేఏర్పాటు చేసేవరకుపై, మోటారు రవాణా పరిశ్రమ త్రైపాక్షికసంఘం ఈక్రింద వివరించిన సిఫార్సులకు ప్రభుత్వం ఆమోదించింది. శ్రీ ఎమ్. నాగిరెడ్డి ప్రశ్నకు జవాబుగా ఈసంగతి మంత్రి వివరించారు

రోజుకు పందమైళ్లకు మించి మోటారురవాణా పరిశ్రమపనివారిలో ఏపనివాడూ పనచేయ నవసరం లేకుండా కొద్దిదూరపు (ట్రిప్పులను) బస్సు రాకపోకలను ఏర్పాటుచేయవలసినదిగా త్రైపాక్షిక సంఘం సిఫార్సుచేసింది. మరికొన్ని సిఫార్సుల వివరాలివి:

120 మైళ్లు ప్రయాణం బస్సులలో ఒక్కొక్కదానికి ఒక్కొక్క "డ్రైవరునూ," ఒక్కొక్క "కండక్టరు"నూ ఏర్పాటుచెయ్యాలి. వారంలో ఒకరోజు వారికి సెలవుఇవ్వాలి.

రోజుకు 160 మైళ్లు దూరం తిరిగే రెండేసిబస్సులకు ముగ్గురు డ్రైవర్లూ, ముగ్గురు కండక్టర్లూ ఉండాలి. మూడు రోజులవరుసగా పనిచేసినతరువాత ఒక రోజుచివరికి సెలవుఇవ్వాలి. అందుకు పైన వివరించినట్టు డ్రైవర్లనూ కండక్టర్లనూ ఏర్పాటు చేస్తే వీలుగా ఉంటుంది.

బస్సులలో పనిచేసే వారికి రోజు విడిచి రోజు సెలవు ఇవ్వడానికి వీలుగా రోజూ 160 మైళ్ళకంటే ఎక్కువ దూరం తిరిగే బస్సులలో ఒక్కొక్క బస్సుకు ఇద్దరు కండక్టర్లనూ, ఇద్దరు డ్రైవర్లనూ ఏర్పాటు చెయ్యాలి

దినభత్యం

రోజుకు రు 1-4-0 కి తగ్గకుండా రు 2-8-0 కి మించకుండా మైలుకు మూడుపైసలు బస్సులలోని పనివారికి బత్తెం ఇవ్వాలి. ఎంతదూరం తిరిగారనే ప్రశ్నతో సంబంధం లేకుండా తనిఖీ ఉద్యోగులకు రోజుకు రు 2 భత్యం ఇవ్వాలి ఇదేవిధంగా ఉద్యోగం చేయవలసిన ప్రధాన కేంద్రం నుంచి పొరుగు ప్రాంతాలకు మేకానిక్కులనూ, ఫిట్టర్లనూ తీసుకువెళితే వారికి కూడా రోజుకు రు 2 భత్యం ఇవ్వాలి అయితే ఇట్లా వీరు పోరుగుబోట్ల రోజుకంటే తక్కువకాలం ఉండవలసి వస్తే దామాషా ప్రకారం భత్యం తగ్గించవచ్చు

6 నెలల కొకజత దుస్తులు

డ్రైవర్లూ, కండక్టర్లూ, కార్ఖానాలలోని కార్మికులకు ఆరేసి నెలల కొకజత దుస్తులను సప్లయిచెయ్యాలి బస్సులను శుభ్రంచేసే వారికి (క్లీనర్లు) ఆరేసి నెలల కొకజత దుస్తుల చొప్పున ఇవ్వాలి; దుస్తులను శుభ్రం చేయించుకు చేందుకు (ఇస్త్రీకి) నెలకు రు 1-4-0 చొప్పున ఇవ్వాలి డ్రైవర్లకు సంవత్సరానికొక్క చెప్పుల జతగాని వాటి ధరగాని యివ్వాలి

తెడిపోయిన సామాన్లను బాగుచేయించడాని కయ్యే ఖర్చులూ, కొత్త యంత్రాల ఖర్చు మొదలైన పన్నుపోగా మిగిలే లాభంనుంచి మాత్రమే పనివారికి బోనసు ఇవ్వవలసి ఉంటుంది కనుక అనేక పరిస్థితులపై బోనసు ఎంత ఇవ్వాలి అనేది ఆధారపడి ఉంటుంది అంటే ఖచ్చితంగా ఎంత బోనసు ఇవ్వాలి అని అన్నిపరిస్థితులకూ వర్తించే నిబంధనను రూపొందించడం సాధ్యం కాదు. ఎంత బోనసు ఇవ్వాలనే సమస్యను లాభాలు వచ్చే పరిస్థితుల్లో ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం నిర్ణయించాలి. బోనసుకు సంబంధించిన తగాదాలను యజమానులూ, పనివారూ సంప్రదింపులద్వారా తమంతట తాము పరిష్కరించుకోవాలి; లేదా రాయబారాలద్వారా పరిష్కరించుకోవాలి ఇక వేరే గత్యంతరమేమీ లేనప్పుడు మాత్రమే ఇందుకు మధ్యవర్తి సహాయాన్ని కోరాలి

లారీడ్రైవర్ల వేతనాలు

లారీడ్రైవర్లకూ, లారీలలో పనిచేసే ఇతర కార్మికులకూ కూడా మామూలు బస్సులలో పనిచేసే డ్రైవర్లూ, తదితర పనివారితో సమానంగా వేతనాలు ఇవ్వాలి. వేతనాల చెల్లింపు చట్టాన్ని వీరికి కూడా వర్తింపచెయ్యాలి. ఈ చట్టాన్ని సవరించే సమస్య భారత ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

పందమందికంటే ఎక్కువమంది పనివారుఉన్నా లేక తక్కువపనివారున్నా రవాణా వాణిజ్య సంస్థలన్నింటికీ పారిశ్రామికోద్యోగ చట్టం నిబంధనలను వర్తింప చెయ్యాలి.

ప్రభుత్వ ఆదేశాలు

ఇందుకు సంబంధించిన చట్టాన్ని సవరించేలోగా ఉద్యోగ నియామకాలూ, తాత్కాలిక తొలగింపులకు సంబంధించిన ఉత్తరవు లన్నింటినీ వ్రాతపూర్వకంగా పనివారికి జారీ చేయవలసినదిగా రవాణా వాణిజ్య సంస్థల యజమానులను ప్రభుత్వం కోరింది. సంవత్సరము పని చేసినందుకు వారం-రోజుల సెలవూ, వారం రోజుల వైద్యసహాయ సెలవూ, 7 పండగల సెలవులూ, జీతాలతో ఇవ్వవలసినదిగా కూడా యజమానులను ప్రభుత్వం కోరింది. బస్సులలో తిరిగే పనివారందరి జీవితాలనూ భీమా చేయించ వలసినదిగా ప్రభుత్వం ఆదేశించింది.

క్లీనర్లు, కండక్టరు ఉద్యోగాలలోకి, కండక్టర్లు డ్రైవరు ఉద్యోగాలలోకి పోయే సౌకర్యం యేర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వం ఆదేశించింది. ఈ పద్ధతిని సూత్రప్రాయంగా ప్రభుత్వం ఆమోదించింది ఆయా వ్యక్తుల ఉపయోగాన్ని బట్టి ఇట్లా ఉద్యోగాలలో ఉన్నతి నివ్వాలి.

పనివారి ఉద్యోగనిర్వహణ వివరాలు తెలియజేసే నివేదికలను తయారుచేయవలసినదిగా యజమానులను ప్రభుత్వం ఆదేశించింది డ్రైవర్లూ, కండక్టర్ల వంటి ఉద్యోగాల సందర్భంలోనైనా పనివిద్యా యోగ్యతలను పాటించాలి.

బస్సు రవాణా సహకార సంఘాలు

బస్సు రవాణా పరిశ్రమలో సహకార సంఘాలను ఏర్పాటు చేసేందుకు అభ్యంతరమేమీ లేదు.

పంచాయతీలూ, పురపాలక సంఘాలు బస్సులనుంచి ఋసుం వసూలు చేస్తున్నవి కనుక సరయిన బస్సుల నిలయాలను ఏర్పాటు చెయ్యాలి.

బస్సులను నడిపేందుకు ఇచ్చే అనుమతులకు సంబంధించిన నిబంధనలలో చిన్న చిన్న వాటిని ఉల్లంఘించిన నేరాలనయినా పక్క అనుమతులను (పర్మిట్స్) తాత్కాలికంగా రద్దుచేసే పద్ధతి చాలా అసౌకర్యంగా ఉన్నది కనుక ఇటువంటి నేరాలకు జరిమానా విధించే పద్ధతిని అమలులోకి తీసుకురావలసినదిగా అన్ని జిల్లాలలోని బస్సుల యజమానులూ విజ్ఞప్తి చేశారు.

నివేదికలోని ఇతర సూచనలు

రెండు మూడు రాష్ట్రాలమధ్యతిరిగే బస్సుల సందర్భంలో ఏదో ఒక్క రాష్ట్రంలో పన్నుచేస్తే సరిపోయేటట్టు ఆ రాష్ట్రాలమధ్య ఒడంబడిక జరగాలి. ఒకవేళ అటువంటి రాష్ట్రాలలో ఒక దానికంటే మరొకరాష్ట్రంలో ఎక్కువ పన్ను అమలులో ఉంటే ఆ తేడాను

(4 వపుట చూడుడు

రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ సమాప్తి

న్యూఢిల్లీ, మే 6: రాష్ట్రపతి ఎన్నికకు ఈరోజు సాయంకాలం నాలుగు గంటలకు పోలింగ్ సమాప్తి అయింది. ఢిల్లీలోను, వివిధరాష్ట్రాల రాజధానీ నగరాలలోనూ ఈ ఉదయం పదిగంటలకు రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ ప్రారంభమైంది.

రాష్ట్రపతి పదవికి డాక్టర్ రాజేంద్రప్రసాద్, పంజాబ్ న్యాయవాది శ్రీ సి. హెచ్. హరిరాం, అస్సాంకు చెందిన శ్రీ నాగేంద్ర నారాయణదాస్ పోటీ చేస్తున్నట్లు పాఠకులకు తెలిసినదే. పార్లమెంటు ఉభయసభల సభ్యులు, రాష్ట్రశాసనసభల సభ్యులూ రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఈ ఎన్నికలో మొత్తం 8897 మంది పాల్గొంటారు.

ఈ ఎన్నికలో ఓటు చేయడానికి పార్లమెంటుకు మొదటవచ్చిన వారిలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కూడా ఉన్నారు. ఈయనతరువాత దేశీయాంగ శాఖామంత్రి శ్రీ గోవిందవల్లభపంత్. ఆర్థికశాఖామంత్రి శ్రీ కృష్ణమాచారి, ఇతరకేంద్ర మంత్రులు ఓటులువేశారు ఓటింగులో పాల్గొనడానికి అర్హతగల 720 మంది పార్లమెంటు సభ్యులలోను మధ్యాహ్నం 12 అయ్యేసరికి 150 మంది ఓటువేశారు.

శాసనసభ ప్రతిపక్షాలవారు పాల్గొనలేదు

మద్రాసు, మే 6. రాష్ట్రపతి ఎన్నికనిమిత్తం యీవాళ మద్రాసు సచివాలయంలో పోలింగు జరిగింది. మద్రాసు శాసనసభలోని మొత్తం సభ్యులు 208 మందిలో మధ్యాహ్నం 1 గంటవేళకు 143 మంది తమ ఓట్లు వేశారు వీరందరూ కాంగ్రెసుపక్షానికి చెందినవారే ప్రతిపక్షాలకైన పి ఆర్ పి, డి యం కే, కమ్యూనిస్టు, పి. యస్ పి. పక్షాలసభ్యులు యీఎన్నికలో పాల్గొనలేదు సోషలిస్టు అయిన శ్రీ యస్ పళరిస్వామిపిళ్ళై మాత్రం ఓటువేశారు

మద్రాసు శాసనసభ్యులేగాక 44 మంది లోక్‌సభ సభ్యులు (అందులో 4 గురు బయటరాష్ట్రాలవారు) 17 గురు రాజ్యసభ సభ్యులు (ఇద్దరు బయిట రాష్ట్రాలవారు) యిక్కడ తమఓట్లు వేయటానికి ఏర్పాట్లుఅయినవి. పార్లమెంటు ఉభయసభల ప్రతినిధులలో 33 మంది మధ్యాహ్నానికి ఓటువేశారు

ఆంధ్రరాష్ట్రానికి చెందిన లోక్‌సభ సభ్యులు శ్రీ ఉప్పూస్ ఆలీఖాన్ (నెల్లూరు) మద్రాసుకువచ్చి రాష్ట్రపతి ఎన్నికలో ఓటువేశారు.

ఆ నాగోగ్య కారణంగా అనుపత్రిలో ఉన్న మద్రాసు ప్రభుత్వ అంతరంగిక వ్యవహారాలశాఖామంత్రి శ్రీ యం భక్తవత్సలం సచివాలయానికి వచ్చి ఓటువేసి మళ్ళీ ఆసుపత్రికి వెళ్ళారు.

పోలింగు సాయంత్రం 4 గంటలకు ముగిసినది.

భద్రాచలం వద్ద వంతెన నిర్మాణం

త్వరలో ప్రాథమిక పరిశీలన పరిసమాప్తి

భద్రాచలం, మే 6 భద్రాచలం వద్ద గోదావరినదిపై వంతెన నిర్మించే నిమిత్తం ప్రారంభమైన ప్రాథమిక పరిశీలన మరి కొలదిరోజులలో పరిసమాప్తం కావచ్చునని తెలుస్తున్నది

రహదారిశాఖ ప్రత్యేక సబ్‌డివిజన్ ఒకటి ఈ పరిశీలన కోసం ఏర్పాటు చేయడమైనది రహదారిశాఖ డివిజనల్ ఇంజనీరు శ్రీ ఎమ్. కృష్ణమూర్తి, స్పెషల్ అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ పి అచ్చిరాజు ఈ పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. (స్వ. వి)

ఇజ్రాయిల్ జాలర్ల మీద కాల్పులు

సిరియాపై ఇజ్రాయిల్ ఫిర్యాదు

జరూసలెం, మే 6 ఇజ్రాయిల్ ప్రజలమీద సిరియా సైనికులు దాడులు చేస్తున్నారని, కాబట్టి ఈ విషయంలో చెయ్యి చేసుకుని, వారిని అరికట్టాలని, ఇజ్రాయిల్ ప్రభుత్వం సేను సమితి యుద్ధ విరమణ పర్యవేక్షణాధికార వర్గాన్ని కోరింది.

ఇజ్రాయిల్ ఈ అభ్యర్థనను, ఆ దేశం విదేశాంగ మంత్రి శ్రీమతి గోల్డా మీర్, సెక్యూరిటీ కౌన్సిల్ బి. వి. లియాండికి అందజేశారు

గతరాత్రి గాలీలీ సముద్రం వద్ద, ఇజ్రాయిల్ జాలర్ల మీద సిరియన్‌లు కాల్పులు సాగించారని, ముగ్గురు అంగవల్ల క్షతిగాత్రులు అయినారని, ఆ ముగ్గురిలోను ఒక అతని స్థితి శోచనీయంగా వున్నదని ఇజ్రాయిల్ సైనిక ప్రధాన కార్యాలయం వారు ప్రకటించారు.

జాలర్లు వలలు విసరుతూ వుండేగా సిరియన్‌లు కాల్పులు సాగించారు జాలర్లను రక్షించటానికి వస్తున్న పోలీసుపడవ మీద కూడా తుపాకులు పేల్చారు అప్పుడు ఇజ్రాయిల్ పోలీసులు తిరిగి కాల్పులతో వారికి ప్రత్యుత్తరం ఇచ్చారు అని ఈ ప్రకటనలో వుంది.

భారత, పాకిస్తాన్ కాలువ నీటితగాదా

పరిష్కారానికి ప్రపంచబ్యాంకు ఉపాధ్యక్షుడు వచ్చే సూచన

కరాచి, మే 5: భారత, పాకిస్తాన్ దేశాలమధ్య గల కాలువ నీటితగాదా సమస్యపై రాజీచేసేందుకు ప్రపంచ బ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ ఇల్లిఫ్ ఈ నెలాఖరులోగాని, వచ్చేనెల మొదటివారంలోగాని ఢిల్లీ, కరాచీలకు రావచ్చునని తెలుస్తోంది. ఈ సమస్య విషయమై ఉభయ ప్రభుత్వాలూ సెప్టెంబరువరకూ సంప్రదింపులు కొనసాగించాలన్న ప్రపంచబ్యాంకు సూచనను భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలు అంగీకరించినట్లు కూడా తెలుస్తోంది.

వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యంలో జరిగిన సంప్రదింపులలో పాల్గొన్న పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఒక పక్షం రోజులలో స్వదేశానికి రావచ్చునని కొంటున్నారు ఈవర్గాలు విఫలమయ్యాయి. కాని సెప్టెంబరు వరకూ సంప్రదింపులు కొనసాగించేందుకు ఉభయపక్షాలూ అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే, అవసర మైనప్పుడు ప్రపంచబ్యాంకు అధికారులతో సంప్రదించేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం ఒక ప్రతినిధిని వాషింగ్టన్‌లో నియమిస్తుందని విశ్వసనీయంగా తెలుస్తోంది

ఈ కాలువ తగాదాపై ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా సంప్రదింపులు జరుగుతున్నాయి ప్రపంచబ్యాంకు సూచనల ప్రాతిపదికగా ఈచర్చలుసాగుతున్నాయి. పశ్చిమ ప్రాంతంలోని సింధు, జీలం, చీనాబ్ నదులు పూర్తిగా పాకిస్తాన్‌కు, తూర్పుభాగంలోని రావి, బియాస్, సట్లెజ్ నదులు భారతదేశానికి చెందాలని ప్రపంచ బ్యాంకు సూచించింది. భారతదేశానికి చెందే నదుల ద్వారా పాక్‌కు జరిగే నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ నీటిసరఫరా విధానాల ఏర్పాటు చేసుకోడానికి పాకిస్తాన్‌కు భారతదేశం సహాయం చేయాలని కూడా సూచించారు పాకిస్తాన్‌కు భారతదేశం ఎలాంటి సహాయాన్ని, ఎంతటి సహాయాన్ని అనేదిమయంలో అంగీకారం కుదరలేదని తెలుస్తోంది.

రచయితల సహకార ప్రచురణకు ఉద్యమం

ఋణాలద్వారా ప్రభుత్వం ప్రోత్సహించాలని సూచన

అలహాబాద్, మే 5 ప్రభుత్వమే స్వయంగా గ్రంథ ప్రచురణకు పూనుకునేబదులు, రచయితలు సహకార సంఘాలను స్థాపించి పుస్తకాలను ప్రకటించాలనీ, ప్రభుత్వం వీటికి ఋణాలు యివ్వటంద్వారా ప్రోత్సహించాలనీ మూడురోజులుగా యిక్కడ జరుగుతున్న భారతరచయితల సమావేశంలో చాలామంది వ్యక్తంచేశారు.

ఈ సమావేశం యివాళ సాయంత్రంతో ఆఖరు అయింది.

'పరిమల్' అనే స్థానిక హిందీ రచయితల సంఘం ఏర్పాటుచేసిన యీ సమావేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన 50 మంది పైచిలుకు రచయితలు పాల్గొన్నారు.

ఈసమస్యకు ప్రముఖ గుజరాతీకవి శ్రీ సుందరం ప్రారంభోత్సవం జరిపారు. సుప్రసిద్ధ బెంగాలీ నవలా రచయిత శ్రీ తారా శంకర్ బెనర్జీ అధ్యక్షత వహించారు.

ప్రారంభ సమావేశం ముగియగానే పాలసంఘాలుగా చీలిన యీ బృందస్థులు, యివాళ సాయంత్రం సమావేశం పూర్తిఅయిన పిమ్మట తమ నివేదికలను సమర్పించింది. రచయిత ప్రచురణ ప్రోత్సాహం, రచయిత ప్రణాళికలు, ప్రభుత్వ ప్రచురణ, రచయితల సంక్షేమం అనే అంశాలపై యీనాలుగు సంఘాలు నివేదికలు సమర్పించాయి

ప్రభుత్వ ప్రచురణ ప్రమాదకరం

ప్రభుత్వం స్వయంగా సృజనాత్మకమైన ఆధునిక సాహిత్యాన్ని ప్రకటించటం, సాహిత్య గ్రంథాలను విరివిగా కొనటం ప్రమాదకరమని ప్రభుత్వ ప్రచురణ అంశాన్ని పరిశీలించిన సంఘం నివేదించింది. అలాగాక గ్రంథాలను ప్రభుత్వమే ప్రకటించే పక్షంలో కొత్త విభాగానికి అవకాశం ఏర్పడుతుందనీ అది అధికారులకు దారిదీయ వచ్చునని యీసంఘం తెలియజేసింది ఇంతేగాక యీచర్య, రాజకీయ, పాక్షిక దృక్పథాలకు తావివ్వగి, ఆధునిక మార్గాలలో సాహిత్యాభివృద్ధిని నిరోధించవచ్చునని కూడా వీరు హెచ్చరించారు.

ప్రభుత్వ ప్రచురణకు ప్రత్యామ్నాయంగా, రచనలు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొని తమ గ్రంథాలను స్వయంగా ప్రకటించుకోవాలనీ, ప్రభుత్వం ఋణాలను యివ్వటం ద్వారా యీ ఉద్యమాన్ని ప్రోత్సహించాలనీ యీ సంఘసభ్యులు సూచించారు

ప్రణాళికలకు సాహిత్యం లొంగరాదు

ప్రణాళికల విషయంలో రచయితకు పూర్తి స్వేచ్ఛ ఉండాలని, సాహిత్యం ప్రణాళికలకు దాసోహం కారాదని "రచయిత, ప్రణాళికలు", అనేఅంశాన్ని

(3 పుట చూడుడు)

స్టీల్ పైపులు

దిగుమతి చేయబడిన 4" సైజు ఘాత స్టీల్ ఎక్స్‌పాయిల్ పైపులు రెడీ స్టాకు నుండి అమ్మకమునకు కలదు.

K. T. Steel Industries Private Ltd, Broach Street, Dana Bunder, Bombay-9.

స్. కే. సేన్ & కో ప్రైవేట్ లిమిటెడ్.,

34, విత్తరంజన్ అవెన్యూ. కలకత్తా-12

బ్రాంచి : నీవే మాన్షన్, కాంప్లెక్స్ విధి, విశాఖపట్నం.

★

1. బలమునుం తైల శరీరజబలములకు, మెదడుకుసుంచిది.
2. అశోకా కార్డియల్ శ్రేష్ఠమైన గర్భాశయ టానిక్.
3. బలరిన్ హెచ్చు శక్తపోటుకు, హైపర్ టెన్షనుకు
4. మరబల్లి తపాయి శక్తనుద్దిని
5. తేజో-బల్ నరముల టానిక్
6. సిరప్ సోమకల్యాణ్ రోమ్ము పడిళేమను, ఉబ్బసమునకు
7. సిద్ధమకరధ్వజ శ్రేష్ఠమైన ఆయుర్వేదిక్ టానిక్.

మరియు తిరిగి బలమును చేకూర్చునది.

ఏజంట్లు :

శ్రీపతి మెడికల్ కన్‌సరన్.

వాగ్దేవరావు వంతుల రోడ్డు, గాంధివనగర్ ;: విజయవాడ

ఏజంటు కావలెను

పల్లె జోర్సులోనూ, మిక్సరీ టూల్స్‌లోనూ అనుభవము గల ఏజంటు కావలెను. వివరములకు :

Janta Tools & Steel Co., P. B. No. 3309. 73, Nagdevi Street, Bombay-3.

కావలెను

ఈ క్యాంపులో సుమారుగా పని చేయుటకుగాను ఈ దిగువ కురతులు పైన పరిశ్రమలు కోరబడుచున్నవి. జీతము స్కేలు 40 - 2 - 50. గవర్నమెంటు రూల్సు ప్రకారం డి.ఎ. యివ్వబడును.

అభ్యర్థులు 30 సం॥ ల ప్రాయము కలిగి యుండి, పిదప మరియొక సంవత్సరమునూ పని చేయునట్లుగా కాంట్రాక్టు యివ్వబడును. అయినప్పటికి కాంట్రాక్టు ఎట్టి సమయమునందైనను కారణ మేమి లేకుండా తొలగించుటకు ఈ క్యాంపువారి కధికారము గలదు. అభ్యర్థులు క్యాంపు రూల్సు ప్రకారము సెక్యూరిటీ యివ్వ వలయును. పరిశ్రమలు ఈ క్రింద పేర్కొనబడిన 15-5-57 తేదీ లోపల స్వదస్తూరితో సంపూర్ణమవలెను.

ప్రసిడెంటు, పి గుంటూరు.

కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, గుంటూరు

నోటీసు

అమరావతి గ్రామ కాపురస్తులమైన, ప్రస్తుతం గుంటూరులో నివసించు సంకా పూర్ణచంద్ర భావుగారి భార్య రాజారత్నం వరపే శేషారత్నం పైగా తండ్రి చుండూరు సుబ్బారావు ఎవెస్టు చేసినవారు వి. పై. నారాయణ.

ఎడ్వకేటు, గుంటూరు. 1-5-57

అతిమూత్ర వ్యాధి నెమ్మదించును

మూత్రంలో పక్కెర పోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు. ఇది ఎంత పువ్వదవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు అరోజాకారోజు మృత్యువుకు అనన్నమౌతుంటారు. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం ఆకలి, తరచుగా పక్కెరకోగాని, లేక పక్కెర లేకుండగాని మూత్రం అయిన వెడలటము, దురద మొదలైనవి. దీనివలన అనేక సంవత్సరములు పరిశోధనల పలితంగా తయారు కాబడినది. దీన్ని వాడటంవల్ల వేనకట వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవరోజు మూడవరోజు నుండే మూత్రంలో పక్కెర తగ్గింది, అత్యధిక మూత్రం కూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేడాక ఇస్తుంది. దీనికి పత్యంలేదు, ఆన్ కెష్టన్లు అవసరం లేదు విపరమములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము

50 బిళ్లలు బుడ్డి ఖరీదు రు. 6-12-0 అ.

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory (A.P) P. O. Box No. 587, Calcutta.

నగర బస్సుల్లో స్త్రీలకు చోటు

మదరాసు, మే 6: ఇకనుండి నగర బస్సుల్లో పెనుకవరస స్థానాలను ఆడవాళ్లకు రిజర్వుచేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ముందు, వెనుక రెండూ కాని స్థానాలు ఆడవాళ్లకోసం ప్రత్యేకించి వున్నాయి. తాజాగా ఏర్పాటు ప్రకారం పెనుక వరస స్థానాలన్నీ గాక, కొత్తగా స్థానాలలో మూడిట 20 వంతున ఆడవారికి రిజర్వుచేసి చేరాయిస్తారు. అయితే అందరూ పెనుక నుంచి మూడ్రం బస్సు ఎక్కవలసి వుంటుంది.

పెండ్లి సంబంధములు

మీకుగాని, మీ పిల్లలకు గాని, కుమార్తెలకుగాని, అన్నదమ్ములకుగాని, అక్కచెల్లెండ్రకుగాని వివాహము కాకపోతే కలకలరపడవద్దు. వెంటనే మాకు వ్రాయండు. మీకు కోరినవయస్సు, కులము, విద్య, ధనముగలవారితో పెండ్లి ఏర్పాటు చేయబడును.

Universal Social Service Representation Agency, Rajahmnndry, Andrapradesh.

ఏజంట్లు కావలయును

మంచి సహకారగల అజంతా టైరు పట్టులు. ఒరిజినల్ పయోరియా వండ్లపొడి పాకెట్లు, టిన్నులు. శక్తిమార్కు కర్పూర బిళ్లలు. జంగుడ పాకెట్లు పరవత్తైన ధరలకు పప్పయి చేయగలము, రు. 25/-లకు తక్కువకాని మొత్తమునకు ఆర్డరు పంపుదారికి. ఒక విన్న క్రింకుపెట్టి, పెద్దపైజి U. S. A. రబ్బరుదిండు ఉచితముగా పంపబడును. వివరములకుప్రాయండి: Ray Industres, 148, Dr. Natesan Road, Madras-5.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

1951 మద్రాసు హిందూమత ధర్మాదాయ సంస్థల చట్టంక్రింద ప్రకటన

G. O. Ms. No. 356/9-4-1957

క్రింద పెద్యాలలో స్పష్టీకరించిన ప్రకారం చిత్తూరు జిల్లా, తిరుత్తిని గ్రామంలో "శ్రీ. ధర్మ శిక్షాచారిగారి పత్రం" అని పిలువబడే ధర్మాదాయసంస్థ పరిపాలనక్రమముగా లేదనిఆంధ్రప్రభుత్వమునకు విన్నపాలు వచ్చినందునూ;

పదరు ధర్మాదాయ సంస్థ పత్రము గా పరిపాలింపబడుట లేదని ప్రభుత్వము నమ్ముటకు తగిన కారణము లున్నందునూ;

పదరు ధర్మాదాయ సంస్థ పరిపాలనా శ్రేయస్సు కొరకు, 1951 మదరాసు హిందూమత, ధర్మాదాయముల చట్టము (మద్రాసులక్షXIXఆఫ్1951)యొక్క అన్ని పరతులనూ పదరువట్టము క్రింద చేసిన నిబంధనలనూ, పై సంస్థకు వర్తింప జేయవలసిన అవసర మున్నట్లు ప్రభుత్వము తృప్తిపడి ఉన్నందునను;

పదరు చట్టములోని 3 (1) సెక్షన్ క్రింద సంక్రమించిన అధికారమును బట్టి ఆంధ్ర రాష్ట్ర గవర్నరు పదరు చట్టము లోని అన్ని పరతులనూ, దాని క్రింద చేసిన నిబంధనలనూ ఈ ధర్మాదాయ సంస్థకు తగినపరిణామ తలచు న్నందునను;

ఇప్పుడు, పదరు చట్టములోని సబ్ సెక్షన్ 3(1) పరతును అనుసరించి, పదరు ధర్మాదాయ సంస్థతో సంబంధం గలవారందరికీనీ యీ నోటీసు మూలకముగా, పై ధర్మాదాయ సంస్థకు పై చట్టములోని పరతులన్నీ, మరియు దాని క్రింద చేసిన నిబంధనలన్నీయు ఏలవర్తింపజేయరాదో 1957 జూలై 15 వ తేదీనగాని, ఆ లోపుగా గాని తెలుపుకోవ వలసినదిగా తెలియ జేయడమైనది. పదరు తేదీలోగా గాని, లేదా ఆ తేదినిగాని సెక్రటరీ, ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు, సాంఘిక సంక్షేమ, కార్మికశాఖ, ఆంధ్ర ప్రదేశ్ హైదరాబాద్ వారికి దాఖలు కాబడిన విషయములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము

50 బిళ్లలు బుడ్డి ఖరీదు రు. 6-12-0 అ.

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory (A.P) P. O. Box No. 587, Calcutta.

రాష్ట్ర వార్తలు

గుంటూరు

న్యాయవాదవంశపు బహుమతి ప్రదానోత్సవం యీనెల 1 వ తేదీన జిల్లాజడ్జి శ్రీ ఆర్. భాస్కరరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ యస్. వి. యల్. నరసింహారావు న్యాయగతి మిచ్చారు. శ్రీ బిందు శేషుమాధవరావు నివేదిక సమర్పించారు. అధ్యక్షులు మాటలాడుతూ తి చు న్యాయశాస్త్ర విషయిక చర్చలు జరపాలని కోరారు. శ్రీ యస్. సుబ్బయ్య వందన మర్పించారు.

రోటరీక్లబ్ సమావేశంలో మే 1 వ తేదీ సాయంకాలం గుంటూరు హిందూ కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వల్లభ జోస్యుల సుబ్బారావు హాస్య రసం గురించి ఉపన్యసించారు. డాక్టర్ పి. భానుమంతరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ ఎస్. మల్లికార్జున రావు వందన సమర్పణ చేశారు: (స్వ. వి.)

చిన్నకొత్తలంక

ముమ్మిడివరం జాతీయ విద్యా రణ కేంద్ర అధికారుల వాయకత్వం క్రింద చిన్నకొత్తలంక గ్రామప్రజల శ్రమదానంతో అర్థమైలు పొడవు మట్టిరోడ్డు నిర్మించారు. గ్రామ జాతీయ సంఘ పూర్వ అధ్యక్షులు శ్రీ పొత్తూరి నాగరాజు రోడ్డు నిర్మించ డానికి స్థలం విరాళంగా ఇచ్చారు. కేంద్ర అభివృద్ధి కార్యాధికారి శ్రీ కె. లక్ష్మీపతి, గ్రామసేవకులు, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పొట్టు పుర్రి గ్రామంలో కూడా శ్రమదానంతో రోడ్డు నిర్మించడం జరిగినది.

మఠం సర్వాపల్లి

మే 1 వ తేదిని శ్రీ అప్పన్న పాత్రో అధ్యక్షతను జరిగిన మహాసభలో మఠం సర్వాపల్లి గ్రామానికి పంచాయతీబోర్డు ఏర్పాటు చేయమని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. మఠం సర్వాపల్లి గిరిజన రోడ్డు మరమ్మతు చేయించమని కూడా మహాజనసభ అభ్యర్థించినది.

మాచెర్ల

ఏప్రిల్ నెల రెండవ వారంలో పుల్లారెడ్డి గూడెంలో శ్రీ పందిరి గోపయ్య గారి గృహంలో జరిగిన దొంగతనం సందర్భంలో మాచెర్ల పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. కాపయ్యశాయుడు మృగుగురిని అరెస్టుచేసి, పోయిన ఆస్తివారి వద్ద పట్టుపరచుకొన్నారు. (స్వ. వి.)

తాళ్ళపాలెం

హరిజన దినోత్సవం శ్రీ పొట్లూరి సూర్యనారాయణ అధ్యక్షతనుజరిగింది. శ్రీయుతులు లంకపల్లి వెంకట్రామయ్య కొలాలి అంజనేయులు, కాళ్ళపల్లి అచ్యుతరామయ్య, మూపుచేటి సత్యనారాయణ, పసుపులేటి శాంతాకృష్ణమూర్తి, ధర్మారావు, శ్రీమతి మహాలక్ష్మమ్మ, హరిజనోద్ధరణ గురించిమాట లాడారు. శ్రీ వెంకట్రామయ్య వందన మర్పించారు.

బందరు

పురమందిరంలో శ్రీ కాళ్ళపల్లి వర సింహారావు అధ్యక్షతన జీవిత భీమా ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. శ్రీయుతులు చిట్టా బాలకృష్ణశాస్త్రి పాటి లక్ష్మీనారాయణ, బచ్చా సంతోషకుమార్, కె. అనంతరావు, పి. కాంతయ్య, ఎ. వి. జి. సుబ్రహ్మణ్యం, ప్రసంగించారు. ఇటీవల రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సుపై ఉద్యోగులు అసమ్మతి తెలిపారు.

మారుటేరు

శ్రీ కోటాల-లామిరెడ్డి ఏప్రిల్ 27 వ తేదిని మృతిచెందారు. వారి వయసు 42 సంవత్సరాలు. శ్రీ రామిరెడ్డి శ్రీ వేణుగోపాల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ స్థాపకులు. అయనకు భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు. (స్వ. వి.)

పాలకొల్లు

రత్నం పాంతేకసంస్థ అమ్మ వారి కోత్సవం శ్రీ ఎ. మహాదేవరెడ్డి అధ్యక్షతను జరిగింది. శ్రీ కలగ లక్ష్మీకాంతరావు దగ్గరలో పరీక్షాకేంద్రం లేకపోవటంవల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని నివేదికలో తెలిపారు. విద్యార్థులు జాతీక ప్రదర్శించారు.

సంగం జాగర్లమూడి

శ్రీ యస్. జి. రంగా, శ్రీ కొత్త రఘురామయ్యలకు ఏప్రిల్ 19 వ శ్రీ వెనికండ్ల సత్యనారాయణరావు అధ్యక్షత వహించగా సత్కారం జరిగింది. శ్రీ కొత్త జగయ్య అతిథులను స్వాగతించారు. ఊరేగింపు తరువాత రాత్రి బహిరంగ సభ జరిగింది. శ్రీ వీరమాసు వేని పంగయ్యేశ్వరరావు స్వాగతపత్రం సమర్పించారు. మహిళా సంఘంతరపున శ్రీమతి పరుచూరి పరోజినీదేవి స్వాగతమిచ్చారు.

శ్రీ కొండవీటి వెంకటకవి, శ్రీ కాశినేని వెంకయ్య ప్రసంగించారు. సభ్యులు తమ కృతజ్ఞత తెలిపారు. శ్రీ సంజీవరెడ్డి, శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ప్రభృతులు శుభ సందేశాలు పంపారు. శ్రీ పంగయ్యేశ్వరరావు వందన మర్పించారు.

చీరాల

చీరాల రోటరీ క్లబ్ సభ్యులు ఏప్రిల్ 29 వ శ్రీ పెలగపూడి సుబ్బారావు పంతులు అధ్యక్షతను సమావేశం జరిపారు. డాక్టర్ రాఘవ రావు గీతా ప్రాశస్త్యం గురించి ఉపన్యసించారు. డాక్టర్ టి. రామారావు వందనసమర్పణ చేశారు. స్వ. వి.

ఎర్రావారిపాలెం

ఈగ్రామంలో ఏప్రిల్ 30 వ తేదిని శ్రీ కాశీమానుకారామయ్య అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. పరిసర గ్రామాల రైతులు చాలమంది సభకు హాజరైనారు. కాలూకా కాంగ్రెసు సంఘం సభకు ఏర్పాటు చేసినది. కాపనపల్లి సభ్యుడు శ్రీ పి. రాజగోపాల్ నాయుడు ప్రసంగిస్తూ, ఇప్పటిపన్నుల విధానం మూలంగా రైతులమీద భారం జాబితికి పెరుగుతున్నదని, పన్నుల విధానం మార్పు కావాలని చెప్పారు. కాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. వల్లమరాయుడు, కార్యదర్శి శ్రీ పి. వెంకటరత్నం కూడా ప్రసంగించారు.

పెడన

సమాజ వికాస కేంద్ర పథకానికి విజయవాడ సహకార డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. చిదంబరం ఏప్రిల్ 27 వ ప్రారంభించేశారు. శ్రీయుతులు పి. వి. యల్. నరసింహారావు, వెంకట్రామయ్య, బూసం సుబ్బారావు, ప్రభృతులు పాల్గొనినారు.

కాళ్ళకూరు

ఇళ్ళకుడి బోర్డు ప్రాథమిక పాఠశాల, కాలంగల వార్షికోత్సవము శ్రీ గోకిరాజు రంగరాజు అధ్యక్షతను మే 1 వ తేదిని జరిగినది. శ్రీ వి. వి. నరసింహారావు పిల్లలను పెంచడం గురించి వారి మన స్తత్వం గురించి ఉపన్యసించారు. వివిధ పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు బహుమతులు పంచి పెట్టడం జరిగినది.

జొన్నలగడ్డ

పంతిగాము కాలూకా జొన్నలగడ్డ గ్రామంలో ఏప్రిల్ 28 వ తేదిని శ్రీ పాయిబాబా గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జరిగినది. ప్రారంభోత్సవ సందర్భంలో జరిగిన సభకు శ్రీ ఎల్. జానకిరామయ్య అధ్యక్షతవహించారు. శ్రీ కె. వెంకటరత్నం, శ్రీ కందూరు హనుమంతరావు గ్రంథాలయాల ప్రయోజనం ఆవశ్యకత గురించి మాట్లాడారు. శ్రీ కొండవీటి పుల్లయ్య అధ్యక్షుడుగా గ్రంథాలయ నిర్వాహక వర్గం ఎన్నిక అయినది.

ముమ్మిడివరం

ముమ్మిడివరం పంచాయతి మాజీ అధ్యక్షులు శ్రీ కె. పద్మనాభరాజు చిత్రపటం పంచాయతీ బోర్డు కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీ కె. వింగరాజు ఏప్రిల్ 24 వ తేదిని ఆవిష్కరించారు. పురప్రముఖులు, పరిసరగ్రామాల పంచాయతీ అధ్యక్షులు హాజరైనారు.

రామచంద్రపురం

రామచంద్రపురం కాలూకా కాంగ్రెసుకమిటీ ఉద్యోగుల క్లబ్బు తరఫున జీతాల పెంపుదల కొరకు ఆందోళన చేపట్టారు. శ్రీ కె. ఎస్. ప్రకాశరావు మే 2 వ తేదిని ప్రారంభోత్సవం జరిపారు. డిప్యూటి కమిషనర్ టాస్క్ ఆఫీసరు శ్రీ డి. గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. కాలూకా ఎస్. జి. పి. సంఘాధ్యక్షుడు శ్రీ టి. సుబ్బారావు, శ్రీ ఎ. సుబ్బారావు, శ్రీ మొహిద్దీన్ ఎస్. జి. పి. లు తమ పరిస్థితులు అభివృద్ధి పరచుకొనడానికి సమైక్యంగా కృషి చేయాలని ఉద్బోధించారు. కార్యదర్శి శ్రీ పి. వాగీశ్వరరావు వందన సమర్పణ చేశారు.

తెనాలి

తెనాలి కాలూకా అంగర పాలెం గ్రామంలో మే 3 వ తేదిని సహకార సమాజానికి తెనాలి డెప్యూటి కలెక్టరు శ్రీ కె. సత్యనారాయణ ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు కాపన సభ్యుడు శ్రీ అలపాటి వెంకటరామయ్య అధ్యక్షత వహించారు. శ్రీమతి అపుల జయప్రదాదేవి పతాక ప్రతిష్ఠాపన చేశారు. శ్రీమతి కిరణ కమలాదేవి, శ్రీమతి కె. హనుమాయమ్మ, పండిత గోపదేవ్ మానవ ధర్మం గురించి స్త్రీల కర్తవ్యం గురించి ప్రసంగించారు. శ్రీమతి లక్ష్మీ రమణాం, శ్రీమతి భారతదేవి రంగా పంచేశాలు పంచారు.

మహిళా సమాజం కార్య నిర్వాహక వర్గానికి ఈక్రింద సూచించినవారు ఎన్నిక అయ్యారు:

శ్రీమతి ఘట్టమనేని రుక్మిణమ్మ—అధ్యక్షురాలు. శ్రీ మతి ఎల కాటూరి మీనాక్షమ్మ, శ్రీ మతి కె. పెమ్మసాని సీతారామమ్మ-ఉపాధ్యక్షురాండ్రు. శ్రీమతి అడుసుమిల్లి అనసూయమ్మ-కార్యదర్శిని. శ్రీమతి కాళమూరు సీతారామమ్మ-సహాయ కార్యదర్శిని శ్రీమతి కాళమూరి పరోజిని శ్రీమతి పెమ్మసాని మంగమ్మ, శ్రీమతి కాళమూరి అంజమ్మ సభ్యురాండ్రు. శ్రీ మతి కాళమూరి అక్కలక్ష్మమ్మ 3,000 రూపాయల ఖరీదుచేసే భూమి గ్రామసేవక సంఘానికి విరాళంగా ఇచ్చారు. కార్యదర్శిని శ్రీమతి అన్నపూర్ణమ్మ వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

* * *

తెనాలి పురపాలకసంఘ బాలికల ఉన్నతపాఠశాల వార్షికోత్సవం మే 2వ తేదిని స్థానిక పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకటరావు అధ్యక్షతను జరిగినది. మ్యునిసిపల్ కమిషనరు శ్రీ వి. నాగభూషణం పతాక ప్రతిష్ఠాపన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎన్. సుభద్ర వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీమతి ఇందు మతి జీవి, శ్రీయుతులు ఎస్. శ్రీరాములు, ఆర్. అమృతయ్య ప్రసంగించారు. వివిధ పోటీలలో గెలుపొందిన బాలికలకు డాక్టర్ వి. పాలి క్రమ్మ బహుమతులు పంచిపెట్టారు. తరువాత విద్యార్థినులచే వినోద ప్రదర్శనము జరిగినది.

పాఠశాలల వార్షికోత్సవాలు

పరకాల

మే 5 వ ఇళ్ళకుడు రుద్రమాంబాపాఠశాల వార్షికోత్సవము పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ టి. ఎస్. మూర్తి అధ్యక్షతను జరిగినది.

వార్షికోత్సవ సందర్భంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ, ప్రభుత్వం భూమి విరాళం ఇచ్చినట్లయితే పట్టణములో "కిండర్ గార్డన్" పాఠశాల నిర్వహించడానికి జానికి అయ్యే ఖర్చు అంతా భరించడానికి సంసిద్ధంగా ఉన్నట్లు డాక్టర్ వి. వీరభద్రరావు ప్రకటించారు. శ్రీ జొలుకొండ రంగనాయకులు పాల్గొన్నారు.

వివిధ పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు పాఠశాలల ఇన్‌స్పెక్టర్ శ్రీ యస్. కామయ్య బహుమతులు పంచి పెట్టారు. (స్వ. వి.)

కైకలూరు

ఏప్రిల్ 28 వ ఇళ్ళకుడ పాఠశాల వార్షికోత్సవము జరిగినది. పట్టణ మాజీ సర్పంచ్ శ్రీ రాని సత్యనారాయణ అధ్యక్షతను ఉదయం పతాకప్రతిష్ఠాపనము, బాలబాలికలకు విద్యాప్రముఖులు, అతిథులు పోటీలు జరిగినవి.

సాయంకాలం జరిగిన సభకు కాపన సభ్యుడు శ్రీ కమ్మిలి అప్పారావు అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వార్షిక నివేదిక సమర్పించారు అర్హులకుపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మాచిరాజు సత్యనారాయణ, పాఠశాలప్రత్యేక 'తొలకరి' బాలుగవ సంచిక ఆవిష్కరించారు. శ్రీ కె. జి. ఎస్. సంతీపరావు ప్రసంగించారు. వివిధ పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు డాక్టర్ పి. సుందర రామశర్మ బహుమతులు పంచిపెట్టారు.

తరువాత విశేష కార్యక్రమంలో శ్రీయుతులు కె. పరమయ్య, ఎమ్.సర్వేశ్వరరావు, కె. సెలాస్టియన్, సుబ్బి పాండురంగారావు, మాచిరాజు సీతాపతి పాల్గొన్నారు.

శ్రీ కె. పరమయ్య వందన సమర్పణ చేశారు.

ఉన్నత ప్రాచ్య పాఠశాల వార్షికోత్సవం

ఇళ్ళకుడిలోని ప్రాచ్యఉన్నత పాఠశాలవార్షికోత్సవము కాపన సభ్యుడు శ్రీ కమ్మిలి అప్పారావు అధ్యక్షతను జరిగినది, ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. శ్రీరాములు వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీ కొత్తలంకడ సత్యనారాయణ మూర్తి సంస్కృతభాషా ప్రాశస్త్యం గురించి ప్రసంగించారు. శ్రీ మాచిరాజు సీతాపతిరావు పాడి మూట్లాడారు. వివిధపోటీలలో గెలుపొందిన బాలబాలికలకు పాఠశాల ఇన్‌స్పెక్టర్ శ్రీ యస్. కామయ్య బహుమతులు పంచి పెట్టారు. (స్వ. వి.)

కైకలూరు

ఏప్రిల్ 28వ ఇళ్ళకుడ పాఠశాల వార్షికోత్సవము జరిగినది. పట్టణ మాజీ సర్పంచ్ శ్రీ రాని సత్యనారాయణ అధ్యక్షతను ఉదయం పతాకప్రతిష్ఠాపనము, బాలబాలికలకు విద్యాప్రముఖులు, అతిథులు పోటీలు జరిగినవి.

సాయంకాలం జరిగిన సభకు కాపన సభ్యుడు శ్రీ కమ్మిలి అప్పారావు అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వార్షిక నివేదిక సమర్పించారు అర్హులకుపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మాచిరాజు సత్యనారాయణ, పాఠశాలప్రత్యేక 'తొలకరి' బాలుగవ సంచిక ఆవిష్కరించారు. శ్రీ కె. జి. ఎస్. సంతీపరావు ప్రసంగించారు. వివిధ పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు డాక్టర్ పి. సుందర రామశర్మ బహుమతులు పంచిపెట్టారు.

తరువాత విశేష కార్యక్రమంలో శ్రీయుతులు కె. పరమయ్య, ఎమ్.సర్వేశ్వరరావు, కె. సెలాస్టియన్, సుబ్బి పాండురంగారావు, మాచిరాజు సీతాపతి పాల్గొన్నారు.

శ్రీ కె. పరమయ్య వందన సమర్పణ చేశారు.

ఉన్నత ప్రాచ్య పాఠశాల వార్షికోత్సవం

శ్రీకాకుళం, ఏప్రిల్ 26: శ్రీ ఎ. గంగరాజుగారి అధ్యక్షతను, కాపవ పీచు పరిశ్రమల పాఠశాల వార్షికోత్సవం జరిగింది.

శ్రీకాకుళంజిల్లా ప్రజాకోర్టు న్యాయమూర్తి శ్రీ యం. వి. యస్. సుబ్రహ్మణ్యం పండర్వ ప్రజాకళి కనుపరించి గ్రామ పరిశ్రమలకు తగు ప్రోత్సాహం యివ్వడమే యిటువంటి పాఠశాలలను స్థాపించడంలోని ఉద్దేశమని సమాజప్రశాంతంలో కొన్నిరోజులపాటు నిశ్శబ్దం ఏర్పడి వృద్ధిలోకి వచ్చినదని, ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.

శ్రీయుతులు యస్. యస్. పాణిగ్రాహి శ్రీ ఎం. వి. సుబ్బారావు, పీచు పరిశ్రమ యీ ప్రాంతాల్లో ప్రజోపయోగం కాగలదని అన్నారు.

జిల్లా పంచాయితీ అధ్యక్షుల సభ

జిల్లా పంచాయితీ అధికారి శ్రీ పి. రామారావు అధ్యక్షతన ఈ జిల్లాలోని పంచాయతీల అధ్యక్షులు 250 మంది ప్రభుత్వ కళాశాలలో సమావేశమైనారు.

శ్రీ పోతుల సున్నయ్య, అధ్యక్షత వహించారు. శ్రీకాకుళంజిల్లా పంచాయితీ అధ్యక్షుల మహాసభ మే 3నలలో శ్రీకాకుళంలో జరపవలెనని ఈ దిగువ ఆహ్వాన సంఘమును ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ పాలవలస సంగం రాయుడు. ఉపాధ్యక్షులు-శ్రీయుతులు పాలిశెట్టి సూర్యం. వి. రామయ్యశెట్టి, కార్యదర్శి. శ్రీ అలంకూరు పరమేశులు సహాయ కార్యదర్శులు, శ్రీయుతులు సుబ్బారి సత్యనారప్పారావు, పురిటి సత్యనారాయణ పట్నాయక్, వి. నారాయణ, కోశాధికారి శ్రీ కె. భర్మారావు.

దీపావళి గ్రామంలో సారా నేరాలు

పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ జి నరసింగరావు రెడ్డి, ఇజీకల దీపావళి గ్రామం జాని ప్రక్క గ్రామాలు, సుర్సిలేకం, పింగాలపలసలలో 600 గ్యాలన్ల ఊటను ధ్వంసంచేసి 20 గ్యాలన్ల సారా పట్టుకొని కలంగురిని అరెస్టు చేశారు. (స్వ. వి.)

నూనె ఉత్పత్తిదారులకు ముదరా

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 30: నూనె ఉత్పత్తిదారులకు ప్రస్తుతం ఇస్తున్న "ముదరా" కొనసాగించాలని, ప్రతిపై అమ్మకంపన్ను రూపాయకు 3 నయా పైసలు నిర్మయించడంవల్ల వ్యాపారం విపరీతంగా తెబ్బతింటుందని కమర్షియల్ కమర్షియల్ కోర్టు సూచిక అర్థరూపాయిగానే వుండాలని ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా నూనెఉత్పత్తి దారుల సంఘం తీర్మానించింది. శ్రీ కె. చేమయ్య అధ్యక్షత వహించారు.

అమ్మకంపన్ను ఎట్టాంటి పద్ధతులు వర్తించి "టర్నోవరు" అన్న పదానికి నిర్వచనంగా అమ్మకంపన్నులో సహా పాక్టరింగ్ తదితరఖర్చులు, బండ్లకిరాయి, పామాసుల కూలిఖర్చు, బగయిరా చెల్లించుటకు అనుమతి తెలుపుతూ తీర్మానించారు.

ప్రభుత్వంవద్దకు కాయితారం వెళ్ళ నిర్ణయించారు.

క్రీడారంగం:

బెయిటన్‌కప్ హాకీ సెమీఫైనల్

మహమ్మడన్ స్పోర్టింగుతో కలకత్తా కస్టమ్స్ డ్రా

కలకత్తా, మే 6: కె యి ట న్ కప్ హాకీ టూర్నమెంటు సెమీఫైనల్ సమి ఫైనల్‌లో గత సాయంకాలం మహమ్మడన్ స్పోర్టింగ్ జట్టుకు, కలకత్తా కస్టమ్స్ జట్టుకు జరిగిన పోటీ డ్రా అయినది.

మొదటి అర్థభాగంలో కస్టమ్స్ లెఫ్టు ఇన్ హరిపాద గుహ రెండుగోల్సు చేసి తన జట్టుకు విజయంలభించే అవకాశం కల్పించాడు. గుహ విశేషమైన ప్రతిభ చూపాడు. కాని తోటి మహమ్మడన్ స్పోర్టింగుజట్టు ఆటకం కెదురుకొని ఎదిరిపక్షంవారి మీద దాడులు హెచ్చించడం ప్రారంభించారు. రైట్ అవుట్ హసన్ ఒక గోలుచేశాడు. ద్వితీయార్థ భాగంలో స్పోర్టింగుజట్టు కొలది నిమిషాలలో అయిదు 'కార్నర్స్' సంపాదించాడు. లెఫ్టుఅవుట్ రషీద్ రెండవ గోలు చేసి, ఆట డ్రా కావడానికి తోడ్పడ్డాడు.

ఆట అనవసరంగా మరికొంతసేపు పొడిగా ఏపక్షంవారూ గెలుపుసాధించ లేక పోయారు.

మైసూరు ఫైనల్‌లో రైల్వేజట్టు గెలుపు

మైసూరు, మే 6: దక్షిణ భారత పోలీసు హాకీ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రైల్వే క్లబ్ (మైసూరు దక్షిణ) జట్టు 2-0 స్కోరుతో నేటి సాయంకాలం మైసూరు కె. ఆర్. మిల్సు జట్టును ఓడించారు. రైల్వేజట్టు తరపున భీమ చేసి రెండుగోల్సు చేశారు.

కోవిల్‌పట్టి ఫైనల్ నుంగంబాకం జట్టు గెలుపు

కోవిలోపట్టి, మే 6: పుష్పస్వామి నాయుడు మెమోరియల్ హాకీ టూర్నమెంటులో ఈరోజున నుంగంబాకం యంగ్‌స్టర్స్ జట్టు 3-0 స్కోరుతో లక్ష్మీమిల్సు జట్టును ఓడించారు. నుంగంబాకం జట్టు ఇప్పటికి వరుసగా మూడు సంవత్సరాలు ఈ ఫైనల్‌లో గెలుపొందిన కారణంచేత ట్రాఫీ శాశ్వతంగా జారికి లభించినది. నుంగంబాకం జట్టు తరపున రెక్టఅవుట్ సలాలుద్దీన్ రెండుగోల్సు, రైట్ ఇన్ శేఖరై ఒకగోలు చేశారు.

స్త్రీలజాతీయ హాకీ ఫైనల్ డ్రా

బెనారస్, మే 6: మహిళా జాతీయహాకీ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఈరోజున బొంబాయి సమ్మిళిత ప్రదేశ్ జరిగిన పోటీ డ్రా అయినది. ఉభయ పక్షాలవారు గోలుచేయలేదు.

ఫైనల్ తిరిగిపోటీ జరుగుతుంది.

వరంగల్లులో ఆటస్థలం ఏర్పాటు

వరంగల్లు, మే 6: పట్టణంలో మట్టిపాడలో కోయాయ

జారింగ్ నివేదికనుగురించి భద్రతామండలిలో చర్చ

ఇప్పుడప్పుడే జరక్కపోవచ్చునని, సమితివర్గాల భావం

న్యూయార్కు, మే 6: కరాచీ నుంచి, న్యూయార్కు నుంచి గూడా పాకిస్తాన్, కాశ్మీర్ సమస్యను గురించి త్వరలో భద్రతా మండలిలో చర్చ జరుగుతుందనే భ్రమను సృష్టిస్తూ ప్రచారాన్నైతే సాగిస్తున్నదిగానీ, ఆ మండలి సమావేశం అట్లా జరిగేటట్లు కన్పించడం లేదు.

ఈ చర్చ విషయమై తాను ఎటువంటి ప్రతిపాదనను పెట్టకోవడం లేదని అమెరికా వారు అంటున్నారు. అందువల్ల ఇంతవరకు ఈచర్చ ఎప్పుడుజరిగేది ఇంకా నిర్ణయం కాలేదు. త్వరలో నిర్ణయం అయ్యేట్లు గూడా కన్పించడం లేదు. ప్రస్తుతం, అమెరికా, బ్రిటన్‌ల ప్రతినిధులు మాట్లాడినిగా, ముందు గత్యంతరాన్ని గూర్చి చర్చలు సాగిస్తున్నట్లు మాత్రం తెలుస్తున్నది.

శ్రీ జారింగ్ నివేదిక బయటపడ్డ దగ్గరనుంచి, ఆ నివేదికలోని కొన్ని కొన్ని భాగాలను, ఏ అర్థాన్ని ఉద్దేశించి ఆయన రచించారో? ఆనే ఇక్కడి ప్రతినిధులు మల్లగుంతాలు పడుతున్నారు. ఇప్పుడు ఏ భాగాలను మీద ఇట్లాచర్చిస్తున్నారో ఆ భాగాలను చూచే పాకిస్తాన్ మహాభయపడుతోంది. శ్రీ జారింగ్ నివేదికలోని ఆ భాగాలను అట్లా వుంచినట్లయితే, ఇంతవరకు, పశ్చిమరాజ్యాలు, తనకోసంగా భద్రతా మండలిలో సృష్టించిన వాద విధం అంతా భగ్నం అయిపోతుందని పాకిస్తాన్ భయపడుతోంది. ఈ భయాన్ని గూడా ఇక్కడి ప్రతినిధులు పరిశీలిస్తున్నారు.

ఆ నివేదికలోని ఆ భాగాలనుగురించి పాకిస్తానే వివరణలను అడుగుతున్నట్లు వస్తున్న వార్తలనుగూడా వీరు పరిశీలిస్తున్నారు. భద్రతామండలి సమావేశం జరక్కుండా, ఆ వివరణలతో ఎట్లా వస్తాయో, ఇక్కడివారికి తెలియకుండా వుంది. ఆ మండలి సమావేశానికిముందు వాటిని వివరించేవారు ఎవరోగూడా తెలుసుకోవడం కష్టంగా వుంది. ఈ సంవత్సరం మార్చిలో, ఇజ్రాయల్ అమెరికాను కొన్ని హామీలుఅడిగింది. గాజా ప్రాంతంలోంచి తన సైన్యాలనుఉపసంహరించాలంటే. హామీ ఇస్తేగాని పోనని అమెరికాతో మొరపెట్టుకుంది. ఆ ఉదంతాన్ని ఇక్కడ ఉదహరించి, పాకిస్తాన్ గూడా అమెరికాను, ఆ వివరణలను ఇప్పించవలసిందిగా కోరగలదని కొందరు అంటున్నారు. ఇజ్రాయల్ ఉదంతంలోగూడా, సమితిసే అట్లా వదిలి, ఇజ్రాయల్ అమెరికాను హామీలు అడిగింది. అట్లాగే ఇప్పుడు పాకిస్తాన్‌గూడా చేయవచ్చునని భావిస్తున్నారు.

పాకిస్తాన్ తన ఈ కోర్కెలను అమెరికా ముందు వుంచుతున్నా, లేక మరి రెండుమరిముందు వుంచుతున్నా, మొత్తం మీద, అన్ని పశ్చిమ రాజ్యాలను తిన్నగా ఈ జారింగు నివేదికలో వున్న ఆ మాటల భారినుండి రక్షించవలసిందని, తెర వెనక వెంటపడుతున్నదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు. భద్రతామండలిలో శ్రీ జారింగు నివేదిక చర్చకు వచ్చినప్పుడు, ఆయన చెప్పిన "జోత్తి పరిస్థితులు" "పరిస్థితులలో మార్పులు," ఆ చర్చలోకి ఎక్కకుండా చూడవలసిందిగా, ప్రతినిధులాడుకుంటున్నట్లు పేర్కొంటున్నారు.

ఇప్పుడు పాకిస్తాన్ ఈ వివరణలు అడగడం అంటూ పెట్టుకోడానికి, అనుకూల్యత అంటూ లేకపోలేదని గూడా ఇక్కడివారు చెబుతున్నారు. 1948లో సమితి కాశ్మీర్ సంఘ తీర్మానాన్ని, ముందు భారతదేశం ఆమోదించింది. అట్లా ఆమోదించడానికి ముందు, ఆ సంఘం దగ్గరనుంచి కొన్ని హామీలను భారతదేశం పుచ్చుకొంది, ఆ తర్వాత పాకిస్తాన్ ఆ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ ఆమోదించడానికి ముందు, ఆ సంఘం, భారత దేశానికి ఇచ్చిన హామీలు ఏమిటో వాటిని వివరించవలసిందిగా కోరింది ఆ వివరణలనుపయోగించుకొనే, పాకిస్తాన్ ఈతొమ్మిది ఏళ్లనుంచీ, ఆసంఘం ఆతీర్మానాలు అమలుకాకుండా చూస్తూ వస్తున్నది. ఈవిషయాన్నిగూడా శ్రీ జారింగ్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. అందువల్ల పాకిస్తాన్ ఇప్పుడు తికిరి, ఈ వ్యవహారం అంతా గందరగోళం అయ్యేటట్లు ఈవివరణల ఎత్తులకు దిగకోరదని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

పచ్చే పార్లమెంటులో బడ్జెట్‌పై చర్చ

జూలై సమావేశంలో ఆమోదానికిపెట్టే సూచన

న్యూఢిల్లీ, మే 6: వచ్చే పార్లమెంటు సమావేశంలో సాధారణ చర్చ మాత్రమే జరుగుతుందనీ, వివిధ శాఖలకూ సంబంధించిన పద్దులపైనా, చర్చ, బడ్జెట్ ఆమోదం జూలై సమావేశంలో జరుగుతుందనీ తెలుస్తోంది.

దీనే, ఈ బడ్జెట్‌లోని పన్ను ప్రతిపాదనలు ఆర్థిక మంత్రి ప్రకటించిన వెంటనే అమల్లోనికి వస్తాయి. అందువల్ల బడ్జెట్‌పై ఓటింగ్‌లో జరిగే ఆలస్యం వల్ల ఆదాయంలో ప్రభుత్వానికేమీ నష్టంరాదు.

తెలంగాణ ఉద్యోగుల బదిలీల సమస్య

సరయిన దృక్పథం అవసరమని విజ్ఞప్తి

హైదరాబాదు, మే 6: తెలంగాణాలోని భాషాధారక అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన ఉద్యోగుల బదిలీల సమస్య, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలను సాంస్కృతికంగానూ, తదితరంగానూ క్రమంగా సమన్వయంచేసే సమస్యల పరిష్కారానికి సరయిన దృక్పథం అవసరమని వివరిస్తూ భాషాధారక అల్పసంఖ్యాకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ, మక్దూమ్ మొహిద్దీన్ ఒక్కపకటన చేశారు. ఈసమస్యపై ముఖ్యమంత్రి, ప్రభుత్వప్రతినిధులలో ఒకరూ ఇటీవలచేసిన ప్రకటనలను శ్రీ మొహిద్దీన్ విమర్శించారు. ఇతర ప్రాంతాలలోని భాషలను భాషాధారక అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన ఉద్యోగులు నేర్చుకోకపోవడమూ, ఇటువంటి ఉద్యోగులను ఇతరప్రాంతాలకు బదిలీ చేయరాదని విజ్ఞప్తిచేశారు. ఇటువంటి ఉద్యోగులను ఇతరప్రాంతాలకు బదిలీ చేసినట్లు ఋజువుచేసే నిదర్శనలు తమ పద్దకలవనీ, వాటన్నింటినీ వివరించుతూ ముఖ్యమంత్రికి త్వరలో ఒకవిజ్ఞప్తిని భాషాధారక అల్పసంఖ్యాకుల సంఘం తరఫున సమర్పిస్తామనికూడా ఈప్రకటనలో శ్రీ మొహిద్దీన్ అన్నారు.

గ్రంథ ప్రచురణకు సహకార పద్ధతి

(1 వ పుట తరువాయి)

పరిశీలించిన సంఘం, తన నివేదికలో సూచించింది.

'రచయిత, ప్రభుత్వ ప్రోత్సాహం' అనే అంశాన్ని పరిశీలించి నివేదిక సమర్పించిన రచయితలసంఘం, రచయితకు స్వాతంత్ర్యం / ప్రభావమని చెబుతూ ప్రభుత్వ ప్రోత్సాహం ప్రముఖకర్తమనీ, రచయితలు దీని భారి పడకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించింది.

సాహిత్య పరిషత్తులాంటి సంస్థలు సర్వస్వతంత్రంగా ఉండాలంటూ, వీటిలో ప్రభుత్వ ప్రమేయం ఉండరాదని వీరు కోరారు.

రచనలతో రచయితలకు భుక్తి జరగటంలేదు

రచయితలకు తమ రచనల ద్వారా భుక్తి గడవటంలేదనీ, అయినప్పటికీ, జీవనోపాధికీ, కళలు ఒక మార్గం కారాదనీ "రచయితల సంక్షేమం" పైకృషి జరిపిన సంఘం తెలియజేసింది.

గ్రంథ స్వామ్యాన్ని మొత్తంగా ఒక పర్యాయం కొనివేయటాన్ని రద్దు చేయాలని సూచిస్తూ, గ్రంథ స్వామ్య చట్టంలో (కాపీ రైట్ ఆక్టు) రచయితలకు అనుకూలమైన సవరణలను కొన్నింటిని ప్రవేశపెట్టాలని యీ సంఘ సభ్యులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సృజనాత్మక రచనల గ్రంథ స్వామ్యాన్ని ఆకాశవాణి, సాహిత్య పరిషత్తులాంటి సంస్థలు ఒక పర్యాయం కొనే విధానాన్ని వీరు నిశితంగా విమర్శించారు.

బీరట్, మే 6: సౌదీ అరేబియాలోని ఈజిప్టు రాయబారి కార్యాలయంలో సివిలోద్యోగిగా పనిచేస్తున్న కల్నల్ ఆలీ కపాచేను, ఈజిప్టు ప్రభుత్వం ఇంటికిపిలిచివేసినట్లు బీరట్ పత్రికలు వ్రాస్తున్నాయి.

బీహారుకు 60 వేల టన్నుల గోధుమ

వచ్చే 3 నెలల్లో ఇవ్వడానికి కేంద్ర సమ్మతి

పాట్నా, మే 6: గోధుమ పంట పక్షపడడంవల్ల బీహారులో కరువుపరిస్థితి యేర్పడిందని, వచ్చే 3 నెలల్లో 60 వేల టన్నుల గోధుమ సరఫరా చేయడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించిందని కేంద్రప్రభుత్వ, ఆహార శాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ చెప్పారు.

రాష్ట్రంలో కాక ధాన్యందుకాణాలను, 25 వందలనుంచి 2000 వందలకు పెంచడానికి కూడా కేంద్రం అంగీకరించిందని, ఉత్తరోత్తరా వరదల వల్ల యేర్పడ్డ పక్షాలు వచ్చినప్పటికీ అదుపులోనున్నవి, ఉత్తరబీహారులో తగినంతగా ఆహారధాన్యాలను నిల్వచేయడం జరుగుతుందని, శ్రీ జైన్ తెలియజేశారు.

పాట్నా, సూంఘీర్, భాగల్పూరు జిల్లాల్లో కరువుపరిస్థితి యేర్పడినప్రాంతాలనుకొన్నింటిని రెండురోజులపాటు చూచి, శ్రీ జైన్ నిన్న హైదరాబాదుకు తిరిగివచ్చారు. ముఖ్యమంత్రితో సహ తదితర మంత్రులతోనూ, ఆహారం, సరఫరా, రెవెన్యూ, అభివృద్ధి శాఖల అధికారులతోనూ, పాట్నా తిరుహుత్, భాగల్పూరు సందర్శనలు కమిషనర్లతోనూ చర్చలు జరిపి, ఆ వెంటనే, శ్రీ జైన్ పై విషయాలు వెల్లడించారు.

బీహారులో కరువుపరిస్థితి యేర్పడినట్లు వచ్చేవార్తలను, అతిశయోక్తులనే మీరింకా అనుకొంటున్నారాఅని పత్రికావిలేఖరు లు అడగ్గా, "కరవు పరిస్థితులకు సంబంధించిన వార్తలు అతిశయోక్తులుగా ఉన్నాయని, నేను అన్నానంటే అవి ఒక్క బీహారును గురించే నేను అనలేదు. దేశంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే వార్తలను గురించే నేనలా అన్నాను" అని జైన్ సమాధానమిచ్చారు.

పాట్నా, సూంఘీర్, భాగల్పూరు జిల్లాలలో కొన్ని ప్రాంతాలు చూచి వచ్చిన మీమట్టకు, పరిస్థితియొక్క ఉన్నతి నాకు కొంతబాగా తెలిసింది. గోధుమ పంట విపరీతంగా పాడైంది. కొన్నిచోట్ల యీ పంట నూటికి 80వంతులు కూడా పాడైపోయింది" అని జైన్ అన్నారు. కాయ ధాన్యాలు, బార్లీ యివే అట్టే దెబ్బ తినలేదని చెప్పారు.

విశాఖ నుంచి ధాన్యం సరఫరా

విశాఖ పట్నం నుంచి, తదితర ప్రాంతాల నుంచి, ఆహార ధాన్యాలను వెంటనే బీహారు కు పంపవలసిందిగా ఉత్తరువులు జారీ అయినాయి. గతంలో బీహారుకు గోధుమ అందేందుకు తగిన జాగ్రత్త తీసుకొనడమైంది." అని ఆయన చెప్పారు.

కరువు ప్రాంతాలలో, ప్రజలకు పని కల్పించే పథకాలను బీహారు ప్రభుత్వం ప్రారంభించ బోతున్నది. వ్యాపారస్థులకు అప్పులు పంచిపెడుతుంది. పాడు పొలాలను అభివృద్ధికి లిఫ్ట్ ఇరిగేషన్ పంపులు గొట్టం బావులను ఎక్కువ చేస్తోంది. వీటివల్ల మొక్కజొన్న పంట పండించడానికి వీలౌతుందని కేంద్ర ఆహార మంత్రి తెలియజేశారు.

బీహారు ప్రభుత్వం, శ్రీ జైన్ కు నివేదించిన విషయాలను బట్టి భాగల్పూరు డివిజన్‌లో-87 లక్షల 60 వేల జనాభా గల 5600 గ్రామాలకు కరవు పరిస్థితి దాపురించినట్లు తెలిసింది. ఈ డివిజన్‌లో-సూంఘీర్, భాగల్పూరు, పూర్ణియా, సంతాల్ పరగణాలు- మొత్తంఐదు జిల్లాలున్నాయి.

తిరుహుత్ డివిజన్‌లో-నూటికి 25-50 వంతులు పంటనష్టమైనట్లు అధికారులు అంచనా. ఇందులో ముజఫర్‌పూర్, సారన్, చాంపరాన్, దర్భాంగ జిల్లాలున్నవి.

'వైద్యవిద్వాన్' పరీక్షను ప్రభుత్వం గుర్తించాలని అభ్యర్థన

ఆంధ్ర ఆయుర్వేదపరిషత్ మహాసభతీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వరంగల్లు, మే 8: ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు నిర్వహిస్తూన్న 'వైద్య విద్వాన్' పరీక్షను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించాలని అభ్యర్థిస్తూ ఆంధ్రాయుర్వేద పరిషత్ మహాసభలో తీర్మానించడమైనది. గడచిన మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న 28 వ ఆంధ్రాయుర్వేద పద్విసన్మహాసభ సమాప్తమైనది.

సమగ్రంగా అయిన ఆయుర్వేద పండితులతో ఆయుర్వేద బోర్డు నిర్వరచాలనీ ఆముక్తితి ఆయుర్వేద శాస్త్రపత్ర గ్రంథాలు సేకరించి ప్రచురిస్తూన్న పరిషత్తుకు ప్రభుత్వం తగు ఆర్థిక సహాయంచేయాలనీ, వరంగల్లు ఆయుర్వేద కళాశాల నిర్వహణభారం ప్రభుత్వం వహించాలనీ ప్రభుత్వ ఆయుర్వేదకళాశాలలో పాఠ్యాంశాలు, పాఠ్యక్రమాలు సమర్థులు అయిన పండితులు నిర్ణయించాలనీ చూచిస్తూ మహాసభలో మరికొన్ని తీర్మానాలు చేయడమైనది.

భద్రాచలం పడవ ప్రమాదంలో మృతిచెందిన యాత్రికులకు ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ మృతిచెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియపరచుతూ మహాసభలో మరొక తీర్మానం చేయడమైనది.

ఆయుర్వేద పరిషన్మహాసభ విజయవంతంగా జరగాలని కోరుతూ సందేశాలు పంపినవారిలో కేంద్రమంత్రులు శ్రీయుతులు కె. సి. రెడ్డి, అజిత్ ప్రసాద్ జైన్, కేంద్ర ఆయుర్వేదశాఖ డైరెక్టరు డాక్టర్ ప్రతాప్ సింహ్, పండిత శివశర్మ, డాక్టర్ ఎమ్. విశ్వేశ్వరశాస్త్రి రాష్ట్రప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మున్నగు వారు ఉన్నారు.

మూడవ సంవత్సరానికి పరిషత్ అధ్యక్షులుగా శ్రీ వి. టి. వి. రామానుజస్వామి ఎన్నికైనారు. జిల్లాకు ఒకరుచొప్పున కార్యవర్గానికి సభ్యులను ఎన్నుకొనడమైనది.

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరశర్మ వందన సమర్పణచేశారు.

వ్యవసాయ పశుపోషణ రంగాలలో ప్రభుత్వ పెట్టుబడులపై మంచి రాబడి

తృణధాన్య పరిశోధనా కేంద్రం ప్రారంభిస్తూ వ్యవసాయ మంత్రి తిమ్మారెడ్డి విజ్ఞప్తి

[ఆంధ్రపత్రిక విలేఖరి]

విశాఖపట్టణం, మే 4: ప్రభుత్వాధ్వర్యాన నెలకొల్పిన పాడికేంద్రాలు కేవలం స్వయంపోషకమైనంతమాత్రాన ప్రయోజనంలేదని, వ్యవసాయం, పశుపోషణ, కార్యక్రమాలకు ప్రభుత్వం పెట్టే పెట్టుబడులపై మంచి రాబడికూడా వుండాలని, అది లేకుండా అందరికీ అడిగినంత సహాయం-ఇచ్చుకుంటూ పోవడం ప్రభుత్వ ఆర్థికస్థితి దృష్ట్యా సాధ్యం కాదని వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న పాయింత్రం ఆంధ్ర విశ్వకళాపరిషత్తు అధ్వర్యాన రాష్ట్రంలో ఏర్పాటయిన మొదటి తృణధాన్య ఉత్పత్తి పరిశోధనా కేంద్రానికి ప్రారంభంచేస్తూ చెప్పారు.

ఈ కేంద్రం స్థాపనకు రాష్ట్రప్రభుత్వం రు. 9500 పాలుపరి గ్రాంటుతో పాటు మొత్తం రు 47 వేల మంజూరు చేసింది. భారతీయ వ్యవసాయ పరిశోధనా సమితి రు 25 వేల గ్రాంటు ఇచ్చింది. ఆంధ్ర విశ్వకళాపరిషత్తు కొరకై రాష్ట్రప్రభుత్వం యీ కేంద్రం స్థాపనకయిన ఖర్చులో సగం భరించింది.

పాడిమంతువాళ పాడి కేంద్రంలో 10 ఎకరాల భూమిని యీ కేంద్రం కోసం విడదీసినట్లు మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నిన్న యీ సందర్భంలో తెలియజేశారు. ముందు, కోళ్లు, గేదలపోషణ కేంద్రాన్ని, పాల పరఫరా కేంద్రాన్ని మంత్రి చూశారు. పరిశోధనల విషయములో ఆంధ్ర విశ్వకళాపరిషత్తు చూపుతున్న శ్రద్ధను ప్రశంసిస్తూ మంత్రి ఇలా అన్నారు.

"వ్యవసాయం, పశుపోషణ, పద్ధతులలో పూర్తి పరిశోధనలు జరగాలి. 1954 లో నాకే ఇటువంటి కేంద్రంస్థాపించే విషయమై నేను ఆలోచించాను. ఇప్పటికిది ఫలించినందుకు సంతోషం.

పాడికేంద్రాన్ని అభివృద్ధి చేయాలి

"ఇక్కడి పాడి, పాల, కేంద్రంలో తయారైన పదార్థాలు చాలా మంచివని ప్రయోజకారిగా వుంటు న్నాయని విశ్వకళాపరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ వి. యస్. కృష్ణా రావు చెప్పారు. కేంద్రాన్ని అభివృద్ధిచేసి పశువుల పరఫరా ఎక్కువయ్యేట్లుచూడాలి. బాగా పాలిచ్చేవి 60 గేదెలను ఇప్పిస్తే యీ కేంద్రం స్వయంపోషకం కాగలదని కేంద్రం నిర్వాహకులు చాలా అన్నారు. అంతమాత్రాన చాలదు. ప్రభుత్వం వ్యవసాయం, పశుపోషణ, కార్యక్రమాలకు పెట్టే పెట్టుబడులపై మంచిరాబడి వుండాలి. అడిగినంత సహాయం ఇచ్చుకుంటూపోవడం ప్రభుత్వ ఆర్థిక స్థితి దృష్ట్యా సాధ్యంకాదు. ప్రస్తుతంవున్న కేంద్రాల అభివృద్ధికి తగు చూచనలను ఆయా అధికారులు అందజేయాలి. వాటిమీదవచ్చే ప్రతిఫలం వివరాలు కూడా తెలపాలి. అప్పుడు ప్రభుత్వానికి చాలా ఉత్సాహంగా వుంటుంది. అధికారులు కేవలం తమ ధర్మాలు సరవేర్చడం సాలదు. ప్రజలుకూడా ముందుకువచ్చి తమ కోరికలు నిర్భయంగా వెల్లడించాలి."

కేంద్ర ప్రభుత్వ పూర్తి సహాయం

"ఈతృణధాన్య ఉత్పత్తిపరిశోధనా కేంద్రంస్థాపనవలా సంతోషకరమయిన విషయం. గ్రాంట్లవిషయమై వంతులు పనికిరావు. కేంద్ర ప్రభుత్వం నూరింట నూరుపాళ్ళు దీనికి గ్రాంటు ఇవ్వాలి."

ప్రారంభంలో మంత్రిత్రి కేంద్రం నిర్వాహకులు శ్రీ సంజీవరెడ్డి స్వాగతమిచ్చారు. కేంద్రం అభివృద్ధికి తగు సలహాలను ఇవ్వవలసిందిగా మంత్రిని కోరారు.

పరిశోధనల కార్యక్రమాలు నిర్వహించే, ఆంధ్ర విశ్వకళాపరిషత్తు వృక్షశాస్త్ర విభాగ ప్రధానాచార్యులు శ్రీ వి. వెంకటేశ్వర్లు మాటాడుతూ మొదట మొక్కజొన్న పంటను గురించి పరిశోధన జరుగుతుందన్నారు కేంద్రం విస్తరణ జరిగేకొలది పరిశోధనలు కూడా బహుముఖంగా జరగగలవని అన్నారు. మూగాణి భూమిని ప్రభుత్వం కిప్పిస్తే వేరుపంట పరిశోధనకూడా జరిపిందగలమన్నారు. మూలికల విషయమై కూడా ఆలోచించ వచ్చునని చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి వందనమర్పించారు.

ఖండవల్లి ఉపాధ్యాయ సంఘ వార్షికోత్సవం

చెరవలి, మే 8: తిరుపతి కాలూకా ఖండవల్లి కేంద్ర ఉపాధ్యాయ సంఘ వార్షికోత్సవం శ్రీ కె. పట్టాభి రామయ్య అధ్యక్షతన జరిగింది. శ్రీ వలిశెట్టి బాలకృష్ణకర్మ ప్రారంభించారు. శ్రీ రామదాసు బోధనావస్తు ప్రదర్శనను ప్రారంభించారు. శ్రీ కాళరపర్తి కాపేశ్వరశాస్త్రి ప్రాథమిక విద్యాభివృద్ధికి విద్యార్థులు, వారి తలిదండ్రుల సహకార అవశ్యకతను వివరించారు.

అణ్వస్త్రాలపై పశ్చిమ జర్మనీ హామీఇవ్వలేదు

రష్యా రాయబారి ప్రకటన

మాస్కో, మే 6: పశ్చిమ జర్మనీ సైనికులకు అణ్వాయుధాలను సరఫరా చేస్తార్నే విషయాన్ని ఆపే ప్రధాని గాని, విదేశాంగమంత్రిగాని ఖండించలేదని బాన్‌లోని రష్యా రాయబారి తెలిపారని రష్యా వార్తాసంస్థ ప్రకటించింది. క్రిందటి నెల 24-న పశ్చిమజర్మనీ ప్రధాని శ్రీ అడెనౌవర్ తోను, ఆ మరుసటాడు విదేశాంగమంత్రి శ్రీ బ్రెంటానోతోను మాట్లాడామనుగాని ఈ అణ్వాయుధాల సరఫరా విషయాన్ని వారు ఖండించలేదని రష్యా రాయబారి శ్రీ స్మిర్నోవ్ తెలిపారు. పైగా అణ్వస్త్రాలతో కూడిన విదేశాల సైన్యాలకు స్థావరాల నిషేధించే విషయాన్ని వారు వీరిరువురూ ఏమీ మాటాడలేదనికూడా ఆయన అన్నారు.

పశ్చిమ జర్మనీ ప్రధాని శ్రీ అడెనౌవర్ క్రిందటినెల 25-న బ్రానీనలేఖకు పంపిన సమాధానంలో రష్యారాయబారి పై విషయాలను తెలిపారు.

ఆఫ్రికా దేశాలకు కమ్యూనిస్టు ప్రమాదం

కామన్వెల్తు అరికట్టాలని కెనడా ప్రధాని విజ్ఞప్తి

విక్టోరియా (బ్రిటిషు కొలంబియా), మే 6: ఆఫ్రికాలో కమ్యూనిస్టు ఉపద్రవం తలెత్తకుండా కామన్‌వెల్తు రాజ్యాలు చూడవలసి వున్నదని, కొత్తగా ఆవిర్భవించి ఘనరాజ్యానికి ఆర్థికసహాయం చెయ్యడం తగునని కెనడా ప్రధానమంత్రి శ్రీ లాయిడ్ సెంట్ లారెంట్ నేడు ఇక్కడ విలేకరులకు చెప్పారు.

కామన్‌వెల్తు గనుక ఈ పని చేస్తే, ఆఫ్రికా రాజ్యాలు పశ్చిమరాజ్యాలలో ముడిపెట్టుకొనివుండి, కమ్యూనిస్టు రాజ్యాలకు దూరం అయిపోతాయని ఈయన భావిస్తున్నారు.

ఈ సందర్భంలో శ్రీ లారెంట్ ఈ క్రింది అంశాలనుగూడా చెప్పారు: (1) ఆసియాలో జాతీయవాదులు పాశ్చాత్య రాజ్యాలకు విముఖులు కారాదు అంటే, వారికి కెనడానుంచి విధిగా సహాయం లభించాలి. (2) సమితిలో కొన్ని లోపాలు వున్నాయి. అయినా దాన్ని బలపరచాలి. (3) కమ్యూనిస్టు ప్రమాదాన్ని ఈజిప్టు గుర్తించినందువల్ల, బ్రిటన్ ఫ్రాన్సులు, ప్రపంచ జనభావానికి తలఒగ్గినందువల్ల, అరబ్బులతో ఎట్లాగో అట్లా కలిసివుండటం, తప్పదనే జ్ఞానం ఇజ్రాయల్‌కు కల్గడంవల్ల, మధ్యప్రాచ్యంలో శాంతి ఏర్పడింది.

జాతీయ పరిషత్తు విజయం

ఆర్థికవిధానాలే కారణమని బక్షీప్రకటన

శ్రీనగర్, మే 6: కాశ్మీర్‌లో జాతీయ పరిషత్తు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలే యీ ఎన్నికలలో పరిషత్తు విజయానికి కారణమనీ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి గూడా యీ విధానాలే దోహదం కల్పించాయనీ కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ పార్లమెంటు జాతీయపక్షసమావేశంలో తెలియజేశారు.

రాష్ట్రం మొత్తంమీద ముఖ్యంగా జమ్మూలో తమ జాతీయ పరిషత్తు సాధించిన విజయంపట్ల వీరు సంతృప్తి ప్రకటించారు.

పార్టీ సభ్యులు ప్రజా సమస్యలను అవగాహన చేసుకొని, సేవచేయటం ద్వారా, ప్రజల్లో యీ సంస్థ ప్రాబల్యాన్ని పటిష్టంచేయాలని శ్రీ గులాం మహమ్మద్ కోరారు.

శ్రీ జారింగ్, కాశ్మీర్‌పై భద్రతా మండలికి సమర్పించిన నివేదికలో కాటు, రాష్ట్రంలో ఆర్థిక, రాజకీయ పరిస్థితులుకూడా యీ సమావేశం చర్చిస్తుంది.

క్రిస్టమస్ దీవుల్లో అణ్వాస్త్ర పరీక్ష

శ్రీ లాయిడ్‌కు కెనడా కౌలిన్స్ జవాబు

లండన్, మే 6: బ్రిటన్ తలపెట్టిన అణ్వస్త్ర పరీక్షల విషయంలో విదేశాంగ మంత్రి శ్రీ లాయిడ్ చేసిన ప్రకటనను ఖండిస్తూ, అది అంశాన "వంచన" గానూ, "మోసం" గానూ, పున్నదని పెంట్‌హౌస్ అధికారి కెనడా శ్రీ ఎల్. బి. కౌలిన్స్ నేడు విమర్శించారు.

తన యీ ప్రసంగంలో శ్రీ కౌలిన్స్ ఈ సంస్థ శ్రీ లాయిడ్, బ్రిటిష్ అణ్వస్త్ర పరీక్షలను గూర్చి చెప్పిన మాటలను ఉటంకించారు. "క్రిస్టమస్ దీవులలో మరిం తలపెట్టిన అణ్వస్త్ర పరీక్షలను గూర్చి పెద్ద ప్రచారం జరగలేదు. దీన్ని కమ్యూనిస్టులయిన వాళ్లు చేస్తున్నారు. ఇట్లా వీరు, బ్రిటన్‌ను, అణురాజ్యం కాకుండా చేయాలనిచూస్తున్నారు. అని లాయిడ్ అన్నట్లు తీయన వివరం చేశారు.

ఈమాటలను ఉటంకించి శ్రీ కౌలిన్స్ ఇలా అన్నారు: ఇటువంటి మాటలు "వంచన" "మోసం" తప్ప మరి యేమీ కావు. ఇట్లా శ్రీ లాయిడ్, ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న వారిని కెనడానికి, అవర్లమైన, నిందా పూరిత మైన మార్గాన్ని త్రొక్కుతున్నారు. అంతే గాక, ఆ మాటల్లోనే తమ యీ విధానానికి వున్న ఆపలు రహస్యాన్ని గూడా ఆయన బయట పెట్టారు. ఆ రహస్యం ఇది. బ్రిటన్‌ను గూడా అణు రాజ్యంగాదిద్దాలని వీరు చూస్తున్నారు. ఇది ఒకరి రక్షణకోసం, క్షేమంకోసం కాదు. స్వార్థాకారంకోసమూ, తమ కోసమూ చేస్తున్నారు. ఇట్లా చెప్పేస్తూ, దాన్ని కప్పిపుచ్చడానికి, ఈ జరుగుతున్న వ్యతిరేక ప్రచారాన్ని అంతా కమ్యూనిస్టులు చేస్తున్నట్లు బుకాయిస్తున్నారు. అందు చేత నే, ఇది "వంచన" "మోసం" అవుతున్నది.

జపాన్‌లో కోచి జిల్లా సంఘం నిశ్చయం

క్రిస్టమస్ దీవుల్లో బ్రిటన్ హైడ్రోజన్ బాంబు పరీక్షను చేసినప్పుడు, అందుకు అనుమతిని తెలుపుతూ, ప్రమాద ప్రాంతానికి కొన్ని చేపల పడవలను పంపించడానికి దక్షిణ జపాన్‌లో కోచి జిల్లా అణ్వస్త్ర పరీక్ష వ్యతిరేక సంఘం వారు నిశ్చయించుకున్నారు. జపానులోని అన్ని విశ్వవిద్యాలయాలలోని విద్యార్థులు మే/17 నుంచి, ఈ పరీక్షల పట్ల అసమ్మతిని ప్రకటిస్తూ, ప్రదర్శనలు అవ్వ జరపడానికి పూనికి వహిస్తున్నారు.

రాష్ట్రపతి ఎన్నిక

రాష్ట్రపతి పదవికి ముగ్గురుఅభ్యర్థులు (1) శ్రీ సి. హెచ్. హరిరావు, (2) శ్రీ జాగేంద్ర నారాయణ్ దాస్ (3) డా॥ రాజేంద్ర ప్రసాద్ పోటీ చేస్తున్నారు.

జోర్డాన్‌లో ప్రభుత్వానికి మరికొన్ని నిరంకుశాధికారాలు

పత్రికలను అణచేందుకు: ఉద్యోగులను తొలగించేందుకు

అమ్మాన్, మే 6: జోర్డాన్ ప్రభుత్వం నేడు మరి కొన్ని నిరంకుశాధికారాలను ఉపయోగించి, దేశంలో రాజకీయ కలహాన్ని, మరి కొంత పెంచివేసింది.

నేడు ఈ ప్రభుత్వం అరబ్ విద్యార్థి కాంగ్రెస్‌ను రద్దుచేసింది. జాతీయ సాయుధబలగం, కమ్యూనిస్టులపై బాత్ పాలకపక్షం, అరబ్ జాతీయ పక్షాలకు వున్న పత్రికల పైకెక్కులను రద్దుచేసింది.

రాజకీయాలతో సంబంధం పెట్టుకొని, పనిచేస్తే, ప్రతి ఉద్యోగిని ఇక్కట్టు పెయ్యడానికి గూడా అవసరమైన అధికారాలను నేడు ఈ ప్రభుత్వం తన చేతుల్లోకి తెచ్చుకొంది.

మొన్న శుక్రవారం నుంచి కొందరు లోకి రాకుండా మూసివేయబడిన ఉద్యోగులు కొందరు వున్నారు. బాధ గనుక వచ్చి, వెంటనే కొలువులో చేరకపోతే, ఉద్యోగాల్లోంచి తీసివేయబడతారని ప్రధాన మంత్రి శ్రీ ఇబ్రహీం హాషిం ఒక హెచ్చరిక చేశారు.

సౌదీరాజు రాక

ఇవ్వాళ్టికి జార్జా సౌదీ రాజు, రేపు ఇక్కడ దిగుతాడని ప్రభుత్వం చెబుతూ వచ్చింది. కాని ఇప్పుడు ఆయన యీ రాక, వాయిదా పడ్డట్టు తెలుస్తున్నది. ఈయన ఇక్కడికి రావడానికి మరో 15రోజులు పడుతుందంటున్నారు.

* * *

ప్రఖ్యాత తమిళకవయిత్రి, ఆనంద వికటన్ పత్రిక నిర్వహణ సంపాదకురాలు శ్రీ ఆర్. మహాదేవన్ ఆదివారం మధ్యాహ్నం పృథ్వీకాలనీలోని వారి ఇంటివద్ద చనిపోయారు. వయస్సు 44 ఏళ్లు. శ్రీ మహాదేవన్ తమిళనాడు రచయితలసంఘం అధ్యక్షుడు.

* * *

ద్రవిడకజగం నాయకుడ

గంటల పంచాంగం

శ్రీ హేమలంబ సం॥ వైశాఖ శుక్ల అష్టమి
1957 సం॥ మే 7 మంగళవారం
సూ॥ ఉదయం 1 8-50 అర్ధ 19-46
సూర్యోదయం 9-16 ల 10-46 వు.
శుక్ల నవమి మే 8 బుధవారం
ఉ॥ నవమి 16-28 సు॥ 18-10
సూర్యోదయం 6-56 ల 8-28 వు, సూర్యాస్తమయం 1-38 ల 8-8 సు.

ఆంధ్రపత్రిక
ఒకటవ తేదీ మొదలుకొని
కరపత్ర రూపముగను కథ నవలలను కలుపుకొని
ప్రకటింపబడును
కథలుగను కథనరూపముగ నవలలుగ్రాంథికము
(మహాభారతము)

శ్రీ హేమలంబ సం॥ వైశాఖ శుక్ల అష్టమి
మంగళవారం

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల సమస్య

అణ్వస్త్రాల పరీక్షల వలన కలిగే దుష్ఫలితములను శాస్త్రజ్ఞులు పరిశీలించి ఒక నివేదికను అందజేయవలయునని, ఆ నివేదికను వెంటనే ప్రకటించవలెనని, యూరపురాజ్యముల మండలి సలహాసంఘము తీర్మానించినది. అణ్వస్త్రపరీక్షలను ఆపుచేయవలెనని ప్రపంచవ్యాప్తముగ బరుగుచున్న ఆందోళనను గమనించి యూరప్ రాజ్యాలమండలి సలహాసంఘము శాస్త్రజ్ఞులకు ఈ విజ్ఞప్తి చేసినది. అణ్వస్త్ర పరీక్షలవలన కలుగు దుష్ఫలితములను పరిశీలింపవలసినదని శాస్త్రజ్ఞులకు విజ్ఞప్తిచేయుటతో పాటు ఈ పరీక్షలను ఆపుచేయవలసినదిగా అగ్రరాజ్యములకు విజ్ఞప్తి చేసినది. యూరపు రాజ్యాల మండలి సలహా సంఘము ఆమోదించిన ఈ తీర్మానమును అగ్రరాజ్యములు శ్రద్ధగా పరిశీలింపగలవని ఆశింపవచ్చును.

అణ్వస్త్ర పరీక్షలవలన కలిగే దుష్ఫలితములను గురించి ప్రపంచ శాస్త్రజ్ఞులు వారి అభిప్రాయములను, వారి పరిశోధనల ఫలితములను ఇదివరకే విస్పష్టముగ వెల్లడించియుండిరి. కాని శాస్త్రజ్ఞులలోనే అణుకిరణ ప్రసార ఫలితములపై భిన్నాభిప్రాయములున్నవి. ఎక్కడో జరిగే ఈ పరీక్షలవల్ల మానవజాతికి ప్రమాదము ఏమీ వుండదని కొందరు శాస్త్రజ్ఞులు వాదించగా మరికొందరు ముందుతరములలోని పిల్లలపై ఈ ప్రభావము అధికముగ వుండగలదని అభిప్రాయపడినారు. ఇటీవలనే ప్రసిద్ధ అణుశాస్త్రజ్ఞుడు డాక్టరువిలియం నూమన్ అణ్వస్త్ర పరీక్షలవలన కలుగు ధార్మికశక్తివలన ప్రజల 'రక్తము, ఎముకలు' చెడిపోగలవని తెలిపారు. ఐక్యరాజ్యసమితి విద్యాసాంస్కృతికసంఘ అధ్వర్యమున ఈ పరిశోధనలను జరిపింపవచ్చును. వాస్తవమునకు క్రొత్తగా పరిశోధనలు జరుగవలసిన అవసరముకూడ లేదు. అణ్వస్త్రపరీక్షలను ఆపుచేయవలసిన అవసరము, ఇంతవరకు జరిగిన పరిశోధనలవలననే స్పష్టమైనది. తిరిగి పరిశోధనలు జరుగుట అవసరమని అంగీకరించినను అట్టిపరిశోధనల ఫలితములు వెల్లడి అగువరకూ, బ్రిటన్, అమెరికా ప్రభుత్వములు సంకల్పించిన అణ్వస్త్ర పరీక్షలను ఆపు చేయవచ్చును. ఈ పరీక్షలను ఆపుచేయుటకు ఈ రెండు ప్రభుత్వములు సుముఖముగ లేవు.

అగ్రరాజ్యములు పోటీలుపడి అణ్వస్త్ర పరీక్షలను కొనసాగించుచున్నప్పుడు, ఆ పరీక్షల దుష్ఫలితములపై శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధనల ప్రయోజనము ఏమీ వుండదు. జరుగవలసిన హాని జరిగిపోవును. కనుక, ఇదివరలో రష్యా సూచించినట్లు తాత్కాలికముగనైనను అణ్వస్త్రపరీక్షలను ఆపు చేయడానికి అగ్రరాజ్యాలు అంగీకరించుట అవసరము. యూరపురాజ్యముల మండలి సలహాసంఘము తీర్మానము చేయుటతో తృప్తిచెందక పరీక్షలను ఆపుచేయించుటకు త్రికరణశుద్ధిగ ప్రయత్నించిన ఆ ప్రయత్నము ఫలప్రదము కాగలదు.

ప్రపంచ రాజ్యములు అన్నీ అణ్వస్త్ర పరీక్షల కొనసాగింపుకు విముఖముగ నున్న విషయము ఉదజనిబాంబుల పరీక్షలను అగ్రరాజ్యములు పరస్పర ఒప్పందముద్వారా విరమించవలెనని నార్వే ప్రధానమంత్రి విజ్ఞప్తిచేశారు. ఇతర అగ్రరాజ్యములు అంగీకరించినను, అంగీకరింపక పోయినను సోవియట్ రష్యా ఈ పరీక్షలను విరమింపవలెనని జపాను ప్రధానమంత్రి విజ్ఞప్తిచేశారు. అణ్వస్త్రపరీక్షల వ్యవహారము తీవ్ర అంతర్జాతీయసమస్య అయినది. ఈ సమస్య సత్వర పరిష్కారము మీదనే మానవజాతి భవిష్యత్తు ఆధారపడియున్నది. కనుక ప్రస్తుతము లండన్‌లో సమావేశ మగుచున్న సమితి నిరాయుధీకరణ సంఘము ఈ సమస్య ప్రాధాన్యమును గుర్తించి పరిష్కారమును సాధించుటకు కృషిచేయవలసియున్నది.

చేనేత కిచ్చే సహాయం సద్వినియోగం కావాలి

సహకార సంస్థల ద్వారా స్వయంపోషకం: మొరార్జీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 6: చేనేత పరిశ్రమకు ఇకముందుకూడా ప్రభుత్వం సాధ్యమైనంతవరకూ సహాయం చేస్తుందనీ, అతే, స్వయంపోషకత్వ సాధనకు సహకార సంస్థలను నెలకొల్పి, ప్రభుత్వం ఇచ్చేసహాయాన్ని సద్వినియోగంచేయాలనీ, చేనేత వారోత్సవాలను ప్రారంభిస్తూ కేంద్రవాణిజ్య పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ విజ్ఞప్తిచేశారు.

దేశంలోని సమస్త ప్రాంతాలలోనూ నాల్గవ చేనేత వారోత్సవాలను ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంలో అన్ని రాష్ట్రాలలోనూ చేనేత వస్తువుల ప్రదర్శనలను ఏర్పాటుచేశారు. ఈ ప్రదర్శనలను ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు లేదా ఈపరిశ్రమకు సంబంధించిన మంత్రులు ప్రారంభించారు. ఈఉత్సవాలను భారత రాజధాని నగరంలో శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రారంభించారు.

చేనేత పరిశ్రమాభివృద్ధికి స్వయంపోషకత్వ సాధనకూ ఈపరిశ్రమదారులు సహకార సంస్థలను నెలకొల్పాలని శ్రీ మొరార్జీ విజ్ఞప్తిచేశారు. ఈపరిశ్రమకు పెట్టుబడి, సుద్దభరద పై ముదరా, నిల్లు వస్త్రాలపై పన్ను మొదలైన పలువిధ సహాయాలను ప్రభుత్వం చేస్తాంది. ఈసహాయం చేయించడంలో ప్రభుత్వోద్దేశం సాధ్యమైనంతత్వరలో ఈపరిశ్రమ స్వయంపోషకత్వం కావాలనే. ఏది ఏమైనా ఎప్పుడో ఒకప్పుడు ప్రభుత్వం సహాయం లేకుండానే ఈ పరిశ్రమ అభివృద్ధి చెందాలనే విషయాన్ని గుర్తించాలి. అందువల్ల స్వయంపోషకత్వ సాధనకు అవలంబించవలసిన ఉత్తమ పద్ధతులను పరిశీలించాలి. వీటికోసం దక్షవ్యక్తులు మాత్రం అభివృద్ధి పొందితే సరిపోదు. అందుచేత, సహకార సంస్థల ద్వారా అందరూ కలిసి కృషిచేసి, అభివృద్ధిని సాధించాలి. అందువల్లనే వ్యక్తులకు కాక, సహకార సంస్థలకు మాత్రమే సహాయం చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది అని శ్రీ మొరార్జీ వివరించారు.

4 సంవత్సరాలలో 17 కోట్ల సహాయం

"గత నాల్గు సంవత్సరాలలోనూ చేనేత పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం సుమారు 17½ కోట్ల రూపాయలసహాయం గా ఇచ్చింది. ఇక ముందుకూడా ప్రభుత్వం సాధ్యమైనంతవరకూ సహాయం చేస్తుంది. కాని, ఈ సహాయాన్ని మాత్రం సహకార సంస్థలు సాధ్యమైనంత త్వరలో, సక్రమంగా వినియోగించాలి. స్వయంపోషకత్వాన్ని సాధించడానికి ఈ సహాయాన్ని ఉతిగా తీసికోవాలి" అన్నారు మొరార్జీ.

లక్ష్యాన్ని సాధించే పథకం లేదు

"ప్రభుత్వం సహాయాన్ని చేయడం ప్రారంభించిన 1952-53 లో 110 కోట్ల గజాల చేనేతగుడ్డ తయారైంది. ఈ ఉత్పత్తి 1956 లో 155 కోట్ల గజాలు అయింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఈ పరిశ్రమ ప్రముఖ పాత్రను వహించవలసి ఉంది. ఎందుచేతనంటే ఈ ప్రణాళికా కాలంలో నూరుకోట్ల గజాల అధిక వస్త్రోత్పత్తిని చేనేతపరిశ్రమకుకేటాయించారు. కాని ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఈ పరిశ్రమదారులు ఇంతవరకూ ఎలాంటి పథకాన్నీ రూపొందించినట్లులేదు. ఈలక్ష్యాన్ని సాధించడంలో ఈపరిశ్రమ విఫలమైతే, ఈకోటాను మిల్లుల పరం చేయవలసివస్తుంది" అని ఆయన హెచ్చరించారు.

ఈవారాన్ని చేనేత వస్త్రాల ప్రచారానికి వినియోగించాలి. కాని ఉత్పత్తి అభివృద్ధి విషయాన్ని తీవ్రంగా పరిశీలించాలి. చేనేత సహకార సంస్థలకు పెట్టుబడి నిమిత్తం రిజర్వు బ్యాంకు తక్కువ వడ్డీతో ఋణం ఇస్తాంది: అవసరమయితే, ప్రభుత్వం మరికొంత ధనసహాయం కూడా చేస్తుంది. విదేశాలలో ఈవస్త్రాలకు మంచి గిరాకీ ఉంది. ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ఈపరిశ్రమ అభివృద్ధికావాలి. ఇందుకు సహకార సంస్థలను ఏర్పాటు చేయాలి. విదేశాలలో అమ్మకంపల్ల, విదేశమారక ద్రవ్యంకూడా చేకూరుతుంది అన్నారు మొరార్జీ.

చాందేరీ చీరలకు అమెరికాలో గిరాకీ

ఇందూర్, మే 6: భారతదేశంలో ఉత్పత్తి జరుగుతున్న చేనేత వస్త్రాలపై విదేశాలలో ఎంతో సదభిప్రాయం ఉన్నదనీ, చాందేరీ చీరలకు అమెరికాలో మంచిగిరాకీ ఉందనీ మధ్యప్రదేశ్ లో చేనేత వారోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి డాక్టర్ కైలాసనాథ్‌కట్జూ అన్నారు. మిల్లు వస్త్రాలకు బదులుగా చేనేతవస్త్రాలనే ఉపయోగిస్తామని ప్రజలు ప్రతిజ్ఞ తీసికోవాలన్నారు.

బొంబాయిలో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

బొంబాయి, మే 6: రాష్ట్రంలో చేనేత వారోత్సవాలను ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రారంభించారు. చేనేత పరిశ్రమను పూర్వవైభవాన్ని తిరిగి పొందే నిమిత్తం ప్రభుత్వం ఈ పరిశ్రమకు ఎంతో సహాయం చేస్తోందన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో

కాన్పూర్, మే 6: చేనేత పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం వీలయినంత సహాయం చేస్తుందని వారోత్సవాలను ప్రారంభిస్తూ ఉత్తరప్రదేశ్ పారిశ్రామిక, ఆర్థికమంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రహీం అన్నారు. గతసంవత్సరంలో బాలుగున్న రకోట్లరూపాయల విలువగల వస్త్రాలను రాష్ట్రంలోని సహకార సంస్థలుఅమ్మాయనీ, రాష్ట్రంలో 1041 సహకార సంస్థలున్నాయనీ, వీటిలో లక్షమందికి పైగాసభ్యులున్నారనీ పారిశ్రామిక సహకార సంస్థ కార్యదర్శి తెలిపాడు.

రాజస్థాన్‌లో

జైపూర్ లోని చేనేత వస్త్రాల ప్రదర్శనను రాజస్థాన్ ఉపమంత్రి శ్రీ ధారీవాల్ ప్రారంభించారు.

ఈ వారంలో జైపూర్ లోను, ఇతర గ్రామాలలోను ప్రతి ఇంటికీ చేనేత వస్త్రాలను తీసికొని వెళ్ళి అమ్ముతారు.

పంజాబ్‌లో

చేనేత పరిశ్రమ వేలాది గ్రామవాసులకు జీవనోపాధిగా ఉన్నదనీ, అందువల్ల చేనేత బట్టలను అధికంగా వాడాలనీ రాష్ట్ర చేనేత వారోత్సవాలను ప్రారంభిస్తూ పంజాబ్ గృహ పరిశ్రమశాఖా మంత్రి శ్రీ జ్ఞాని కర్తార్ సింగ్ విజ్ఞప్తి చేశారు.

అస్సాంలో

అస్సాంలో ఉన్న 82 ప్రభుత్వ దుకాణాలూ చేనేత అమ్మకాన్ని మాత్రమే నిర్వహించడం కాక, ఎలాంటి రకపు వస్త్రాలు కావాలో చేనేతవారికి తెలియజేస్తూ ఉండాలని రాష్ట్ర చేనేత వారోత్సవాలను గౌహతిలో ప్రారంభిస్తూ అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిష్ణురాం మేధీ సూచించారు.

కేరళలో మరో నూలు మిల్లు స్థాపనకు ఆలోచన

తిరువేంద్రం, మే 6: రాష్ట్రంలో రెండు నూలు మిల్లులను నెలకొల్పాలని ప్రభుత్వం ఇదివరలోనే నిర్ణయించిందనీ మరో నూలుమిల్లును స్థాపించే విషయమై కేంద్రంతో సంప్రదింపులు జరుగుతున్నాయనీ రాష్ట్ర చేనేత వారోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగసభలో కేరళ పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ కె. పి. గోపాలన్ తెలిపారు.

మరమగ్గాలను ప్రవేశపెట్టాలి

కోయంబత్తూరు, మే 6: చేనేత పారిశ్రామికుల సౌకర్యార్థం దక్షిణ భారతదేశంలో సాధ్యమైనంత త్వరలో మరమగ్గాలను ప్రవేశపెట్టాలని చేనేత వారోత్సవసభకు అధ్యక్షత వహించిన అఖిలభారత చేనేత మండలి సభ్యుడు శ్రీ ఆర్. వెంకటస్వామి నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. దక్షిణ భారతమిల్లు యజమానుల సంఘానికి ఈయన అధ్యక్షుడు కూడా. ఈ మరమగ్గాలను ఉపయోగించడంవల్ల పీలేడులోని 55 మంది ఒక్కొక్కరూ నెలకు 150 రూపాయలను ఆర్జించగా, ఈ మగ్గాల నుపయోగించని తక్కిన 555 మందీ ఒక్కొక్కరు ఏభైరూపాయలు మాత్రం సంపాదించారన్నారు.

సభాపతి నిర్ణయంపై విమర్శ: సభ హక్కులపై అతిక్రమణ

హైదరాబాదు, మే 6: పూర్వ హైదరాబాదు శాసనసభ సభ్యుల హక్కులకు భంగం కలిగించిన పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరుపై చర్య తీసుకోడంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి, సభ్యులూ సక్రమంగా వ్యవహరించలేదని మదరాసు నుంచి వెలువడే ఒక ఆంగ్ల దినపత్రికలో ప్రకటితమైన లేఖ శాసనసభ హక్కులకు భంగం కలిగించేదిగా ఉన్నందున ఈ వ్యవహారాన్ని సభా హక్కుల సంఘం విచారణకు పంపించడానికి సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఇవాళ అంగీకరించారు.

శాసన సభలో ఇవాళ్ళ ప్రశ్నోత్తరాలు పూర్తి అయిన తరువాత సభాపతి శ్రీ కాళేశ్వరరావు ఇట్లా చెప్పారు: "సబ్ ఇన్‌స్పెక్టరు వ్యవహారంలో నేనూ ఈ సభ సభ్యులూ చేసిన నిర్ణయం తప్పు అని ఒకరు వ్రాస్తే బాధ్యతగల పత్రిక అచ్చువేయడం తప్పు అనీ, అట్లా ప్రకటించడంవల్ల సభ్యుల హక్కులకు భంగం కలిగిందని శ్రీ ముళ్ళపూడి రాజేశ్వరరావు తెచ్చిన ప్రతిపాదనలో అర్థం ఉన్నది. ఈ వ్యవహారాన్ని హక్కుల విచారణ సంఘానికి పంపించాలని శ్రీ కాళేశ్వరరావు చేసిన ప్రతిపాదనపై మీ అభిప్రాయాలను తెలియచేయవలసినదిగా కోరుతున్నాను. ఇక మీ ఇష్టం."

సభ్యుల హక్కులు

శ్రీ ఎమ్. రాజేశ్వరరావు: మన హక్కులు అంత స్పష్టంగా లేకపోయినా, బ్రిటిషు పార్లమెంటుకుగల హక్కులే మనకూ ఉన్నవి. మన హక్కులకు చెరుపు కలిగించి నప్పుడు, విచారణ జరిపి, తగిన చర్య తీసుకునే హక్కు మనకు ఉన్నది. మనం చేసినది తప్పు అని చెప్పే అధికారం ఏ వ్యక్తికిగానీ, వ్యాయస్థానానికి గానీ లేదు. మన హక్కులకు చెరుపు కలిగినప్పుడు సభాపతిద్వారా ఆ ఉద్యోగిపై చర్య తీసుకున్నాము."

"మనం తీసుకున్న తర్యపై వ్యాఖ్యానిస్తూ శ్రీ ఆర్. విప్పాణి వ్రాసిన లేఖ ఈ నెల 4 వ తేదీ "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికలో ప్రకటితమైనది. ఒక పోలీసు ఉద్యోగిపై మూడు నెలల్లోగా చర్య తీసుకోవాలి అనీ, ఆచట్టం ప్రకారం సబ్ ఇన్‌స్పెక్టరుపై చర్య తీసుకునే హక్కుకు కాలదోషం పట్టిందనీ, శాసనసభ సభ్యుణ్ణి అరెస్టుచేస్తే సభాపతికి అపంకితి తెలియచేయ వలసిన బాధ్యత సబ్ ఇన్‌స్పెక్టరుపైలేదనీ అజాబులో ఉన్నది. సభ్యుల హక్కులకు చెరుపేమైనా జరిగితే పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పై చర్య తీసుకోవాలనీ, సభ్యులూ సభాపతీకూడా కొత్తవారైనందున వారు సక్రమంగా వ్యవహరించలేదు అని కూడా అజాబులో వ్రాశారు."

"మనకుగల హక్కులను కాంక్షించడమేకాక, సభాపతి అమలు జరిపిన నిర్ణయాన్నికూడా జాబులో ప్రశ్నించారు. ఒక వ్యక్తిమీదా విమర్శవ్రాసే బాధ్యతా రహితంగా అపత్రికా అధిపతులు దానిని ప్రచురించడం విచారకరం. శాసనసభ సభాపతి గౌరవాన్ని తగ్గించడం కోసమే ఈ విమర్శ అని తనిఖీ జరుగుతుంది. వీరైనంతవరకు తన ఏర్పాట్లు చేయగలం.

జాలయ్య: పుండవల్లి, అమరావతి, లోగూడా ఏమన్నా ఏర్పాట్లు చేస్తున్నారా?

స: గుంటూరు జిల్లాకుకూడా ఒక సంఘాన్ని నియమిస్తాం. అవసరమైన చోట్ల సౌకర్యాలు చేస్తాం.

వాసిశెట్టి వెంకయ్య: జనసమ్మర్దమైన ప్రదేశాలు గుంటూరు జిల్లాలో ఏవో నివేదిక తెప్పించారా?

స: పుస్తకాలప్పుడు ఏర్పాట్లు చేయవలసినచోట్లు అధికార్లకు తెలుసు. అధికార్లు, అనధికార్లు కలిసి సహకారంతో తగుచర్య తీసుకోగలరు.

విశ్వేశ్వరరావు: యాత్రా స్థలాలు వున్నాయని కృష్ణాజిల్లాలో నిర్ణయించారా? ఈ పుస్తక రచనా సంఘానికి కార్యదర్శిగా ఉపజిల్లా అధికారిని చేయటంకంటే జిల్లా హోదాగల అధికారి వుండటం మంచిదికాదా?

స: గోదావరి పుస్తకాల అనుభవం వుంది. అధికార్లు లోపమై పనిలోలేమీ జరగదు.

మోటారుబండ్ల చట్టం నిబంధనల సవరణ

(1 వ పుట తరువాయి)

మాత్రమే ఆ రాష్ట్రం వసూలు చేయాలని త్రైపాక్షిక సంఘం సూచించింది.

మదరాసు రాష్ట్రంతో ఒప్పందం

ఈ సూచన ప్రకారం ఆంధ్ర మదరాసు రాష్ట్రాల మధ్య తిరిగే బస్సులు రెండుసార్లు పన్నులు చెల్లించవలసిన పరిస్థితి గురించి ఈ ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగిన సమాలోచనల ఫలితంగా ఒక ఒప్పందం కుదిరిందని మంత్రి వివరించారు.

సంఘానికి పంపిస్తాము. ఈ వ్యవహారాన్ని ఆసంఘం విచారించి ఈ సభకు నివేదికను పంపిస్తుంది. కనుక తమ అభిప్రాయాన్ని తెలియచేయడానికి సభ్యులు లేచి నుంచోవచ్చు.

ఈ వ్యవహారాన్ని హక్కులసంఘం విచారణకు పంపించాలనే ప్రతిపాదనకు అనుకూలంగా 25 కంటే ఎక్కువ మంది సభ్యులే లేచి నుంచున్నారు. హక్కులసంఘం విచారణ సంఘానికి ఈ వ్యవహారాన్ని పంపిస్తున్నామని సభాపతి ప్రకటించారు.

తొందరతగదు

ఆ తరువాత ముఖ్యమంత్రి ఇట్లా చెప్పారు: "తన విషయమై నిర్ణయం జరిగింది. ఇక దీని గురించి పాలసు చేను చెప్పను. సభ హక్కులకు చెరుపు కలిగితే హక్కుల సంఘం ఆ వ్యవహారాన్ని పరిశీలించవచ్చు."

"ఇటువంటి తీర్మానం ఒకటి వస్తాందని ప్రశ్నోత్తరాల సమయంలో మూడు వాలుసు ప్రశ్నలు అయినతరువాత నాకు తెలియవచ్చింది. "కృష్ణా పత్రిక"లో వెలువడిన వ్యాసం సంగతి నిమిత్తం సభాపతి మనవద్దకే తెచ్చారు."

"మన హక్కులనూ, ప్రతిష్ఠనూ, ఈ విమర్శ ఎంతవరకూ కించ పరచిందనే అంశాన్ని మనం జాగ్రత్తగా పరిశీలించాలి. తొందరపడి మనమేమీ చెయ్యరాదు. చేస్తే ఇటువంటి అక్షేపణలకు అవకాశం వస్తుందని నా భయం. మనకు ఎంత అధికారం ఉన్నదీ ఈ విమర్శవల్ల మన హక్కులకు ఎంత చెరుపు కలిగిందనే అంశాన్నికూడా ప్రశాంతంగా హక్కుల విచారణ సంఘం పరిశీలిస్తుందని అశిస్తున్నాను."

సభాపతి: ముఖ్యమంత్రి చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. నన్ను శ్రీ సంజీవరెడ్డినీ తిట్టిన పిచ్చిపత్రికల సంగతిని నేను గమనించలేదు. బాధ్యతగల పత్రిక వ్రాసినందువలనే ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకురావలసి వచ్చింది.

మంత్రి శ్రీ వి. బి. రాజు: మంత్రులను ఎంతతిట్టినా ఫరవా లేదా అండీ? (సభలో నవ్వు).

అంతటితో ఈ అంశంపై చర్చ ముగిసింది.

కృష్ణా పుష్కరం ఏర్పాట్లు

(1 వ పుట తరువాయి)

పుష్కరం సంఘంలో సభ్యుడు.

ప్రశ్న: అధికార సంస్థలు ధన సహాయం పొందటానికి తన సేవచేయటానికి ఏర్పాట్లు చేస్తారా?

స: అధికార సంస్థల సహకారం తీసుకుంటాంగాని ఎవరికీ పడితే వారికి డబ్బు వసూలుచేసే అధికారం, సహాయం పొందే సౌకర్యం చెయ్యలేం.

ప్రశ్న: కృష్ణా పుష్కరాలప్పుడు కంట్రాక్టర్లకే పడవలు వదలకుండా రేవులు దాటటానికి ప్రభుత్వమే పడవలు నడుపుతుందా?

స: కంట్రాక్టర్లు వున్నారు. ప్రత్యేకం వదిమీద హెచ్చునుంది దాటవలసిన అవసరం వుండదు. వున్న పడవలు సరిగా వున్నాయా లేదా అని తనిఖీ జరుగుతుంది. వీరైనంతవరకు తన ఏర్పాట్లు చేయగలం.

జాలయ్య: పుండవల్లి, అమరావతి, లోగూడా ఏమన్నా ఏర్పాట్లు చేస్తున్నారా?

స: గుంటూరు జిల్లాకుకూడా ఒక సంఘాన్ని నియమిస్తాం. అవసరమైన చోట్ల సౌకర్యాలు చేస్తాం.

వాసిశెట్టి వెంకయ్య: జనసమ్మర్దమైన ప్రదేశాలు గుంటూరు జిల్లాలో ఏవో నివేదిక తెప్పించారా?

స: పుష్కరాలప్పుడు ఏర్పాట్లు చేయవలసినచోట్లు అధికార్లకు తెలుసు. అధికార్లు, అనధికార్లు కలిసి సహకారంతో తగుచర్య తీసుకోగలరు.

విశ్వేశ్వరరావు: యాత్రా స్థలాలు వున్నాయని కృష్ణాజిల్లాలో నిర్ణయించారా? ఈ పుష్కర సలహాసంఘానికి కార్యదర్శిగా ఉపజిల్లా అధికారిని చేయటంకంటే జిల్లా హోదాగల అధికారి వుండటం మంచిదికాదా?

స: గోదావరి పుష్కరాల అనుభవం వుంది. అధికార్లు లోపమై పనిలోలేమీ జరగదు.

పనిగంటలు

(1 వ పుట తరువాయి)

వారానికి 48 గంటలకు మించని పరతులుపెట్టి రోజుకు 9 గంటలు డ్రైవర్లూ, తదితర పనివారి పనిగంటలుగా నిర్ణయించవలసినదిగా త్రైపాక్షిక సంఘం సిఫార్సుచేసింది. "1940 లో అమలులోకి వచ్చిన మోటారు బళ్ళ చట్టం నిబంధనలను సముచిత తీరిన సవరించడానికి వీలవుతుందా" అనే సమస్య ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఈసందర్భంలోనే మంత్రి చెప్పారు.

శ్రీ వెంకటేశ్వర్లు:—బస్సులను స్వాధీనం చేసుకుని నడపడానికి కావలసినడబ్బు ప్రభుత్వానికి సమకూరేదాకా, ప్రభుత్వానికి ఎక్కువ వాటాలుంటే "బస్సురవాణా కార్పొరేషన్"న్ని ఏర్పాటుచేసే సంగతిని ఆలోచించరాదా?

జ: రవాణాశాఖ మంత్రిని ఈ ప్రశ్న అడగండి.

రాజ్యాంగానికీ, ప్రాథమిక హక్కులకు భంగం రాకుండా బస్సులను నడిపే అనుమతిని వ్యక్తులకూ, సంస్థలకూ ప్రభుత్వం ఇస్తూంటుందని ఈ సందర్భంలో వచ్చిన ఇతర ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. ప్రత్యేకంగా ఎవరిమీదా అభిమానం చూపించడానికి వీలుకాదనీ, మాకే సెలవులకు ఇచ్చిన ఒక అనుమతిని పూర్వం మదరాసు హైకోర్టు రద్దుచేసిందని కూడా మంత్రి వివరించారు.

విమానం కూలి ముగురి మరణం

కలకత్తా, మే 6: భారత విమాన సంస్థ (ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్) కు చెందిన డకోటా పరకు రవాణా విమానం కూలి, అందులోఉన్న వైమానికులు ముగ్గురు చనిపోయారు. విమానం నిన్న అస్సాంలోని కచార్ జిల్లా రఖ్బారీ అనే గ్రామంవద్ద పరిసాలలో కూలింది. విమానం ముక్కలు ముక్కలై పోయినట్లు యీ ఉదయం యిక్కడికి అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

పత్తికొండ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ బీమారెడ్డి

హైదరాబాదు, మే 6: పత్తికొండ నియోజకవర్గం నుంచి, రాష్ట్రశాసన సభకు పోటీ చేయడానికి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ భీమారెడ్డిని నిర్ణయించారు. శ్రీ హనుమంతరెడ్డి మృతివల్ల ఈ ఉపఎన్నిక జరుగుతోంది.

తిరస్కరించిన సిఫార్సులు

ఏదో ఒక ప్రత్యేక ప్రాంతంలోగాని లేదా కొన్ని ప్రాంతాలలోగాని తిరిగే బస్సులకు ప్రత్యేకించి "రోడ్డు రవాణా సంస్థను" ఏర్పాటు చేయవలసి వదిగా త్రైపాక్షిక సంఘం చేసిన సిఫార్సును ప్రభుత్వం తిరస్కరించింది. ఇటువంటి సంస్థలలో ప్రభుత్వానికి సగం వాటా లుండాలి. కనీసం కొన్ని మార్గాలలో తిరిగే బస్సులనైనా ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నడిపించే ఆలోచనలేదు కనుక యీ సిఫార్సును తోసివెయ్యడం జరిగిందని మంత్రి వివరించారు.

మరమ్మత్తులు కోసమని యజమానులు చాలా డబ్బు ఖర్చుచేయ వలసరాలేకుండా వారికి కొంత సహాయపడ్డానికి వీలుగా లారీలూ, బస్సులూ తిరిగే రోడ్లను దక్కగా, ఉండవలసినదిగా త్రైపాక్షిక సంఘం సిఫార్సుచేసింది. మరే స్థానిక సంస్థల బద్దపేమో ప్రభుత్వం ఇందుకు కావలసినంత డబ్బులేదు. కనుక ఈ సిఫార్సునుకూడా ప్రభుత్వం తోసివేసిందని మంత్రి చెప్పారు. పోతే డ్రైవర్లూ, కండక్టర్లుగా పనిచేయడానికి పనికివచ్చేవారు మన రాష్ట్రంలో కావలసినంత మందున్నారు. కనుక ఈ ఉద్యోగాలకు శిక్షణఇచ్చే కేంద్రాన్ని ఏర్పాటుచేయవలసిన అవసరమే మీ లేదు.

ఆ తరువాత ఉద్యోగులు ఉద్యోగాలనుంచి విరమించుకుని పిల్లాలంటే చెలరోజులు ముందుగా యజమానులకు తెలియ చెయ్యాలన్న సిఫార్సునుకూడా ప్రభుత్వం తిరస్కరించింది.

పెద్దపెద్ద మోటారు రవాణా సంస్థలు ఏర్పాటయితే వాటిలోని పనివారందరికీ ఉచిత వైద్యసహాయం సౌకర్యం ఏర్పాటు చేయించాలని త్రైపాక్షిక సంఘం సిఫార్సు చేసింది. కాని పెద్ద పెద్ద రవాణా సంస్థలలో మాత్రమే ఆచరణగా ఇది సాధ్యం కాగలదు. ఈ సిఫార్సును కూడా ప్రభుత్వం తిరస్కరించింది.

పనివారికి "ప్రావిడెంటు ఫండ్" "గ్రాట్యుయిటీ" సౌకర్యం ఏర్పాటు చెయ్యాలని సిఫార్సును కూడా ప్రభుత్వం తిరస్కరించింది.

నిబంధనల ప్రకారం ఎక్కించుకో వలసినంతమంది కంటే ఎక్కువమంది ప్రయాణీకులను ఎక్కించుకున్న చేరానికి అనుమతులను తాత్కాలికంగా రద్దుచేసిన కాలానికి కూడా పనివారికి జీతాలు ఇవ్వాలని త్రైపాక్షిక సంఘం సిఫార్సుచేసింది. ఆయా సందర్భాలను విడివిడిగా పరిశీలించి, పనివారికి జీతాలు ఇవ్వాలా లేదా అనే సమస్యను పనివారికి విధించే శిక్షలనుబట్టి నిర్ణయించాలని ప్రభుత్వం ఆలోచించింది.

బస్సులలో పనిచేసే కార్మికుల పని గంటలను క్రమబద్ధం చేసేటప్పుడు లారీ డ్రైవర్ల పనిగంటలనుకూడా క్రమబద్ధం చెయ్యాలనే సిఫార్సును ప్రభుత్వం వాయిదా వేసింది.

పనిగంటలు

వారానికి 48 గంటలకు మించని పరతులుపెట్టి రోజుకు 9 గంటలు డ్రైవర్లూ, తదితర పనివారి పనిగంటలుగా నిర్ణయించవలసినదిగా త్రైపాక్షిక సంఘం సిఫార్సుచేసింది. "1940 లో అమలులోకి వచ్చిన మోటారు బళ్ళ చట్టం నిబంధనలను సముచిత తీరిన సవరించడానికి వీలవుతుందా" అనే సమస్య ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఈసందర్భంలోనే మంత్రి చెప్పారు.

శ్రీ వెంకటేశ్వర్లు:—బస్సులను స్వాధీనం చేసుకుని నడపడానికి కావలసినడబ్బు ప్రభుత్వానికి సమకూరేదాకా, ప్రభుత్వానికి ఎక్కువ వాటాలుంటే "బస్సురవాణా కార్పొరేషన్"న్ని ఏర్పాటుచేసే సంగతిని ఆలోచించరాదా?

జ: రవాణాశాఖ మంత్రిని ఈ ప్రశ్న అడగండి.

రాజ్యాంగానికీ, ప్రాథమిక హ

కల్లూరు సుబ్బారావు షష్టిపూర్తి

జయప్రదం చేయవలసినదిగా విజ్ఞప్తి

హైదరాబాదు, మే 6. శ్రీకల్లూరు సుబ్బారావు షష్టి పూర్తి ఉత్సవాలు అనంతపురంలో ఈ నెల 23, 24 తేదీలలో జరుగనున్నవి. మొదటి రోజు సభకు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రభృతులు పాల్గొంటారు.

రెండవరోజు జరిగే పండిత పరిషత్తుకు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంలో 25 వ తేదీన లేపాక్షిలో జరిగే సభకు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అధ్యక్షత వహిస్తారు.

శ్రీ సుబ్బారావుకు సన్మాన సంచికను సమర్పించే ఏర్పాట్లు కూడా జరుగుతున్నవి. రచనలనూ, విరాళాలనూ పంపడం ద్వారా ఈ ఉత్సవాలను జయప్రదం చేయవలసిందిగా రచయితలనూ, తెలిసినవారినూ శ్రీ సుబ్బారావు షష్టి సన్మాన సమితి అధ్యక్షుడు శ్రీ గోనుగుంట్ల వెంకటరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు. విజ్ఞప్తులో ఇట్లా ఉన్నది. "రాయలసీమ రాజకీయ పితామహుడు శ్రీ కల్లూరు సుబ్బారావు జడ ప్రకృతికి చైతన్యం కలిగించిన విజ్ఞాని. అనేకమంది యువకులకు నిర్మాణ కార్యక్రమంలోనూ, స్వాతంత్ర్య సమరంలోనూ ప్రోత్సాహమిచ్చిన ఉద్వేగి ఊహలకు రూపమిచ్చిన సాహిత్యవేత్త కార్మిక, కర్షక బంధువు శ్రీ సుబ్బారావుగారి షష్టి పూర్తి ఉత్సవాలను జయప్రదం చేయవలసినదిగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను."

తిరుపతి బస్సుస్టాండ్ రుసుం పెంచాలని సూచన

తిరుపతి, మే 1 స్థానిక పురపాలక సంఘం శ్రీ కె. ఎస్. వీరాస్వామి నాయుడు అధ్యక్షతన ఏప్రిల్ 29 వ తేదీని సమావేశమై, బస్సుస్టాండ్ రుసుము పాలనుగలవారినుండి ఎనిమిది అణాలకు పెంచడానికి అనుమతించమని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించినది.

గోవధ నిషేధించేటట్లు ఆమోదించమని ఆంధ్రప్రదేశ్ శాసనసభకు విజ్ఞప్తి చేస్తూ పురపాలక సంఘం తీర్మానం చేసినది.

ఆరోగ్యశాఖ ఇంజనీరు ప్రతిపాదనలు పరిశీలించి, ప్రాత పోలీసులైన రోడ్ పాడుపుకా అయిదంగుళాల నీటి గొట్టాలు వేయడానికి 48,000 రూపాయలు మంజూరుచేస్తూ, మామూలు పద్ధతి 48 వేల రూపాయలు లుంగుగా ఇవ్వమని రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ పురపాలకసంఘం తీర్మానించినది.

నీటిసరఫరా అభివృద్ధి ప్రణాళిక పూర్తిఅయిన కారణంచేత మరి 100 గృహాలకు, 100 పబ్లిక్ స్టాండ్‌పైపులకు నీరు సరఫరా చేయడానికిగూడా పురపాలకసంఘం తీర్మానించినది. ఇండ్లకు నీరు సరఫరా చేయడానికి ఆయాగృహయజమానులు కలుగాయి ఒకటికి 800 రూపాయలు విరాళంఇచ్చే పరకుమీద పురపాలక సంఘం అంగీకరించినది.

(స్వ. వి.)

కడకట్ల గ్రామనాయక శిక్షణ శిబిరం

తాడేపల్లిగూడెం, మే 2: పల్లజర్ల జాతీయ విద్యోపరణకేంద్ర అధికారులు ఇక్కడికి రెండుమైళ్ళదూరంలోవున్న కడకట్లగ్రామంలో ద్వితీయ గ్రామనాయక శిక్షణశిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో దాదాపు 40 మంది శిక్షణ పొందారు. వారిలో 9 మంది స్త్రీలు, 17 మంది ఉపాధ్యాయులు, పాంఘిక సేవకులు, పంచాయతీ సభ్యులు వున్నారు.

మొదటిరోజున డెప్యూటీ తహసీల్దారు శ్రీ యడవల్లి కృష్ణమూర్తి పతాక ప్రతిష్ఠాపనం చేశారు. జ్యాడిషియల్ సబ్ మజిస్ట్రేటు శ్రీ బి. సుందరలాల్ శిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు.

భగవద్గీత పార్యగ్రంథం కావాలని సూచన

బీరాల, మే 2. అన్ని కళాశాలలలోను, పాఠశాలలలోను ఎప్పుడూ బోధించే విషయాలలో భగవద్గీత చేర్చాలని డాక్టరు డి. రాఘవరావు నేడు యిక్కడ సూచించారు.

స్థానిక కోటపీర్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ, భగవద్గీత ఆచరణ సాధ్యమైన వేదాంతమని, జీవితం గడుపుకునే మార్గం బోధిస్తున్నదని డాక్టరు రాఘవరావు చెప్పారు. అందువల్ల నే అన్ని కళాశాలలలోను, పాఠశాలలలోను అది పాఠ్యగ్రంథంగా ఉండాలని ఆయన సూచించారు. సమావేశానికి శ్రీ వి. సుబ్బారావుపంతులు అధ్యక్షత వహించారు.

యలమంచిలి తాలూకా యస్. జి. వో. సంఘం

యలమంచిలి, మే 3. తాలూకా యస్. జి. వోలు మొన్న శ్రీ జి. వి. ఆచారి, అధ్యక్షతన సమావేశమై ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

అధ్యక్షులు శ్రీ జి. వి. ఆచారి, ఉపాధ్యక్షులు శ్రీ కె. సారథినాయుడు కార్యదర్శి శ్రీ వి. చిట్టెన్న రాజు, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. సుబ్బారావు; కోశాధిపతి శ్రీ ఎమ్. సత్యనారాయణరెడ్డి మరి 12 గురు కార్యనిర్వాహక సభ్యులు (స్వ. వి.)

పూర్వ హైదరాబాదు రాష్ట్ర ఉద్యోగులు

బొంబాయికి వెళ్లినవారికి సౌకర్యాలు

హైదరాబాదు, మే 4: పూర్వ హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులలో బొంబాయికి బదిలీ అయిన ఉద్యోగులకు ఉద్యోగాలను సమకూర్చే కృషిలో సహాయపడేందుకు ఒక సంఘాన్ని బొంబాయి రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. పూర్వ హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వ అధికారపదవులలో ఆ రాష్ట్రానికి రావలసినవి ఎంత వరకూ ఈ క్రిందికి చెందుతున్నదీ కూడా యీ సంఘం పరిశీలిస్తూంటుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంలో ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

పెడనలో విద్యా మంత్రి

బందరు, మే 3: విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు గత వారం పెడన గ్రామానికి వచ్చారు. పంచాయతీ సభ్యులు స్వాగతమిచ్చారు.

బందరులో పశువైద్యశాల నిర్మించాలని, ప్రస్తుతి కేంద్రం అభివృద్ధిపరచాలని, చెట్టెన పారిశ్రామికులకు ఎక్కువ నూలు సరఫరా జేయాలని, స్వాగత పత్రంలో కోరారు.

పదవీ విరమణచేసిన ప్రాథమికోపాధ్యాయులు మంత్రికి ఒక వినతి పత్రం ఇస్తూ విరమణ వయస్సు 60 వరకు పెంచాలని కోరారు.

అంబర్ చరఖా శిక్షణ

పందలపాక, మే 1: తూర్పు గోదావరిజిల్లా పందలపాక గ్రామంలో రెండు నెలల క్రిందట నెలకొల్పిన అంబర్ చరఖా పరిశీలనయందలి శిక్షణకార్యక్రమం ఏప్రిల్ 28 వ తేదిని సమాప్తమైనది. ఈ కేంద్రంలో 100 మంది శిక్షణ పొందారు.

ఆఖరి రోజున జరిగిన సభకు శ్రీ కామరాజు అధ్యక్షత వహించారు. శ్రీ ముంబాయిరి రామారావు అంబర్ చరఖా కార్యక్రమం వివరిస్తూ దానివల్ల మధ్య తరగతివారికి, పేదలకు చేకూరే ప్రయోజనాలను గురించి ప్రసంగించారు. ఈ కేంద్రం నిర్వహించిన వారిని అభినందించారు.

ఏలూరు పురపాలక సంఘానికి ఎన్నిక

ఏలూరు, మే 3: స్థానిక పురపాలక సంఘానికి 26 వ వార్డునుంచి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కొల్లేపల్లి రాములు ఎన్నికయినారు. ఆయనకు 1,245 ఓట్లు, ఆయనతో పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యంకాని కనకయ్యకు 905 ఓట్లు వచ్చినవి. స్వతంత్ర అభ్యర్థి శ్రీ తాడి అప్పల స్వామికి ఎనిమిది ఓట్లు వచ్చినవి.

పురపాలక సంఘానికి శ్రీ కందటి పర్యాయం ఎన్నికలు జరిగినప్పుడు, హైకోర్టు ఉత్తర్వులననుసరించి ఈ వార్డులో ఎన్నిక అప్పటికి నిలుపుచేశారు. ఆనందర్భంలో కాపులు అయిన రిట్ దరఖాస్తు హైకోర్టు నిరాకరించడంవల్ల ఈరోజున ఎన్నిక జరిగినది. (స్వ. వి.)

ఆరికిరేవుల బాలానంద సంఘం ఉత్సవం

రాయవరం, ఏప్రిల్ 30. ఆరికిరేవుల గ్రామ బాలానంద సంఘప్రథమ వార్షికోత్సవం ఈ నెల 27 వ తేదీన ఇక్కడి సమాజ అభివృద్ధి కేంద్రంలో జరిగింది.

ఉత్సవానికి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎం. చంద్రన్న అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జయంతి సుబ్రహ్మణ్యం (బోర్డు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు) పి. నరసింహం (ప్రభుత్వ కార్మిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు) డి. బసవరాజు (ప్రాంతీయ అభివృద్ధి శాఖోద్యోగి) బి. వెంకట్రాజు (సాంఘిక విద్యాశాఖోద్యోగి) ప్రసంగించారు. ఉత్సవంలో సుమారు 150 మంది బాల బాలికలు పాల్గొన్నారు. దాదాపు 500 మంది గ్రామీణులు పోజరయ్యారు.

అటలలోను, వ్యాయామంలోను, నాటకాలలోను తదితర సాంస్కృతిక కార్యక్రమాలలోను పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు శ్రీ చంద్రన్న బహుమానాలు పంచిపెట్టారు.

ఉత్సవం ఏర్పాట్లను గ్రామనాయకుడు శ్రీ తోట సూర్యనారాయణ చేయించారు.

సారా నేరాలకు అరెస్టులు

బందరు, మే 3. డివై. యస్. పి శ్రీ కె. కుమారస్వామి, తమ సిబ్బందితో నాగారం, చేమవరం, గ్రామాలపై దాడిచేసి 17 మంది త్రాగినవారిని అరెస్టు చేశారు. కొంత సారా కూడా పట్టుకొనినది.

బజరామునిపేట స్మశానంవద్ద సారా తీసుకు పోతుండగా ముగ్గురు పట్టుపడ్డారు. ఇద్దరు పారిపోయారు. స్వ.వి.

గుడివాడ అడిషనల్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎమ్. బి. ప్రసాదరావు, తాలూకా పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ అప్పారావు పోలీసు సిబ్బందితో నిన్న గుడివాడ తాలూకా రామాపురం హరిజన వాడమీద దాడి జరిపి రెండు సారా బట్టీలు, ఎనిమిది గాలన్ల సారా దొంగ, ఒక గాలను సారా పట్టి పరిచుకొన్నారు. పోలీసులు ఈ సందర్భంలో అయిదుగురిని అరెస్టు చేశారు. (స్వ. వి.)

భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్

సంస్థాపన దినోత్సవం

విజయవాడ, మే 4: భారతజాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సంస్థాపన దినోత్సవ సందర్భంలో ఇక్కడి రైల్వే కార్మికులు నిన్న సమావేశం జరిపారు. భారతజాతీయ రైల్వే కార్మిక సమాఖ్య కార్యదర్శి శ్రీ టి. సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు.

భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ సి. హెచ్. విఠలపతిరావు ప్రసంగిస్తూ, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు చరిత్ర, అభివృద్ధి, ఈ నాడు కార్మికోద్యమంలో సంస్థ వహిస్తున్న పాత్రి వివరించారు.

ఆంధ్రలో కార్మికుల పరిస్థితులు అభివృద్ధిపరచడానికి జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ చేపట్టిన కృషి బలపరచడానికి పోయిన ఇస్తూ పలువురు ప్రసంగించారు.

గుంటూరు రచయితల సమావేశం

గుంటూరు, మే 1. భాషా, ప్రాంతీయ, విభేదాలను ప్రజలు విస్మరించి సమైక్య నవభారత నిర్మాణానికి కృషి చేసేటందుకు నేటి రచనలు పురిగొల్పాలని, శ్రీ మన్నవ గిరిధరరావు పట్టణ రచయితల మహాసభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు. శ్రీ పొన్నెకంటి హనుమంతరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు బోతరాజు నీతారామాంజనేయులు, సెనుబుర్తి రాజగోపాలరావు, పి. వెంకటేశ్వరరావు, తమతమ రచనలు వినిపించారు.

రచయితల సమితి అధ్యర్యాన లిఖిత మాసపత్రిక ఒకటి నిర్వహించడానికి, నెలకొకసారి సమావేశం కావడానికి నిర్ణయించారు.

సమితికి శ్రీ పి. హనుమంతరావును అధ్యక్షులుగ, శ్రీ పి. వీరారెడ్డిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

నాయుడుపేట తాలూకా గ్రామోద్యోగుల వినతి

నాయుడుపేట, ఏప్రిల్ 30:— లెక్కలు తయారుచేయడానికి ప్రస్తుత వ్యవధి చాలనందున జమాబందీని మే నెల 22-వ తేదీవరకూ పొడిగించవలసిందని తాలూకా గ్రామోద్యోగులు నిన్న శ్రీ దువ్వూరు సుబ్బరామిరెడ్డి అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వాన్ని కోరారు.

తాలూకా గ్రామోద్యోగుల సంఘ నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు. శ్రీయుతులు వి. సుందరరామనాయుడు - అధ్యక్షుడు, టి. వెంకయ్య-ఉపాధ్యక్షుడు, కె. మునిరత్నం - కార్యదర్శి డి. మూర్తి యాదవ-సహాయ కార్యదర్శి, కె. వి. సుబ్బారెడ్డి, కె. పలపతి, ఎం. కొండయ్య, కె. శ్రీహరి, ఎ. నరసింహయ్య, సి. కోదండరామిరెడ్డి, కె. వెంకటనేమయ్య, పి. వీరారెడ్డి, కె. కృష్ణబాబు, వి. నారాయణరెడ్డి, జి. విశ్వనాథరావు—సభ్యులు.

ఎర్రావారి పాలెం పిర్కా గ్రామోద్యోగుల వినతి

ఎర్రావారిపాలెం, ఏప్రిల్ 30.— పిర్కాలోని గ్రామోద్యోగులు లూరోజున కావనసభ్యుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు అధ్యక్షతన సమావేశమై, జమాబందిని బాయిబాకయ్యాలనీ, రివన్యూ లెక్కలను మార్చడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం గ్రామోద్యోగులు పనిచేస్తున్న జీతాలు చాలా స్వల్పంగా ఉంటున్నాయి కాబట్టి వాటిని పెంచి నే పెంచాలనీ, వాన్‌గారెడ్ ఉద్యోగులకుమల్లేనే వారికికూడా విద్యా వైద్య సౌకర్యాలు కలిగించాలనీ, ప్రభుత్వం పనిమీద ప్రయాణాలు చేయవలసివచ్చినప్పుడు నిర్ణీత భత్యాలను చెల్లించాలనీ సమావేశంలో కోరారు.

గొల్లప్రోలు జాతీయవిస్తరణ కేంద్రానికి ప్రారంభం

పిఠాపురం, ఏప్రిల్ 30: గొల్లప్రోలు జాతీయవిస్తరణ సేవాకేంద్రానికి చేబ్రోలులో శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణ అధ్యక్షతన ప్రారంభం జరిగింది. నాలుగురోజులపాటు శిక్షణ ఇచ్చారు. 50 మంది గ్రామనాయకులు శిక్షణ పొందారు. జిల్లా ప్రణాళికాఉద్యోగి శ్రీ సుందరనీడి సత్యనారాయణమూర్తి ప్రసంగిస్తూ పథకాల అమలులో ప్రజల అధికారులమధ్య సఖ్యత కుదరాలని చెప్పారు. శ్రీ చెరుకువాడ వెంకటరత్నం మాట్లాడుతూ ప్రణాళికవిజయం రైతులమీదనే ఆధారపడి వుంటుందన్నారు.

శ్రీ సి. సూర్యరావు వందనసమర్పించారు.

వరంగల్లు చేనేతవస్త్ర వ్యాపారుల విజ్ఞప్తి

వరంగల్లు, ఏప్రిల్ 30. చేనేత వస్త్రాలపై అమ్ముకం పన్నురద్దు, కార్మికులందరికీ వర్తించేటట్లు చేయాలని, వర్తకులలో అపెక్షితకు దారితీసే పట్టాలు చేయరాదని, మిశ్రమవస్త్ర వ్యాపారులు చేనేతవస్త్రాల అమ్ముకపు లెక్కలు ప్రత్యేకంగా చూపివుకు పన్నువిధించరాదని ప్రభుత్వానికి పట్టణచేనేతవస్త్ర వ్యాపారులసంఘం సమర్పించిన వినతిపత్రంలో కోరారు.

శ్రీ తోటశివయ్య సంఘసమావేశానికి అధ్యక్షత వహించారు. (స్వ. వి.)

ఉదజని గాలి బుడగలు

ఆంధ్రప్రభుత్వం హెచ్చరిక

హైదరాబాదు, మే 5: బహిరంగ స్థలాలలో కృత్రిమపాత్రలలో ఉదజని వాయువును తయారుచేయకూడదంటూ ఆంధ్రప్రభుత్వం గాలిబుడగలను అమ్మేవారిని హెచ్చరించింది.

ఈ సందర్భంలో ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ కృత్రిమ పాత్రలతో ఉదజని వాయువును తయారు చేయటం ప్రమాదకరమనీ, ఒళ్ళుక్కప్పడుఅని బద్దలై ప్రక్కనవున్న వారికి తీవ్రమైన గాయాలు తగలటం, ప్రక్కనవున్న ఆస్తి నష్టం జరిగే అవకాశం వుందని తెలియజేశారు.

కృత్రిమ పాత్రలతో గాని, అశ్రద్ధమైన పరికరాలతో గాని ఉదజని వాయువును తయారుచేసేవారు భారత శిక్షాస్మృతి 286 సూత్రంక్రింద శిక్షార్హులవుతారని కూడా ప్రభుత్వం హెచ్చరించింది.

గ్రామనాయకుల శిక్షణ శిబిరాలు

పెందుర్తి, ఏప్రిల్ 30: సమాజ అభివృద్ధిశాఖ ఆధ్వర్యాన ఈ నెల 24 వ తేదీనుంచీ నాలుగు రోజులపాటు ఇక్కడ నిర్వహించిన గ్రామనాయక శిక్షణ శిబిరానికి అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ పి. రాజగోపాలరావు ప్రారంభోత్సవం జరిపారు.

శిబిరం నిర్వహించిన కాలంలో జిల్లా పంచాయతీల అధికారి శ్రీ పి. రామారావు, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ పి. శ్రీరాములు, జిల్లా అగ్నిప్రమాద నివారణశాఖ అధికారి శ్రీ పి. వెంకటేశ్వరరావు, పశువైద్య శాఖాధికారి శ్రీ ఎం. గోపాల్, శ్రీయుతులు వి. జి. ఎం. నరసింగరావు, పి. గోపిబాబురావు, ఎస్. వి. రామారావు ప్రభృతులు, శిక్షకులు పంచాయతీలు, సహకారం, పశువైద్యం, సాంఘికవిద్య మొదలైన విషయాలను వివరించారు.

శిబిర డిప్యూటీ సమావేశానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పాగి సూర్యనారాయణరాజు, జి. రామారావు ప్రసంగించారు. జిల్లా ప్రణాళికాశాఖాధికారి శ్రీ జి. సీతారామయ్య గ్రామనాయకులకు బహుమానాలు పంచిపెట్టారు. శ్రీ ఎస్. జగన్నాథరావు వందనసమర్పణం చేశారు.

గిల్లిపాడులో

పర్కపల్లి, మే 11 పర్కపల్లి అభివృద్ధి కేంద్రం యాజమాన్యాన గత నెల 27 వ తేదీ నుంచీ నాలుగురోజులపాటు గిల్లిపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామనాయక శిక్షణ శిబిరానికి జిల్లా ప్రణాళికా శాఖాధికారి ప్రారంభోత్సవం జరిపారు.

శిబిర నిర్వహణ కాలంలో జిల్లాలోని వివిధశాఖల అధికారులు పశువైద్యం, సాంఘికవిద్య, సహకారం, కోళ్ళ పెంపకం, పారిశుధ్యం, అగ్నిప్రమాద నివారణ మొదలైన విషయాలను గూర్చి శిక్షకులకు వివరించారు.

చివరిరోజున జిల్లా ప్రణాళికాశాఖాధికారి శ్రీ జి. సీతారామయ్య అధ్యక్షతన సభ జరిగింది. శ్రీయుతులు ఎస్. సూర్యనారాయణరాజు, వి. సూర్యనారాయణ ప్రసంగించారు. అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ శిక్షణ కేంద్రం శిక్షకులు వినోదకార్యక్రమాలను నిర్వహించారు.

శ్రీ పి. రామచంద్రరావు వందన సమర్పణం చేశారు.

లలిత కళాసమితి నూతన కార్యవర్గం

విజయవాడ, ఏప్రిల్, 30 : అమెచ్యూర్స్ లలిత కళాసమితి తృతీయ మహాసభ యీనెల 21 వ జరిగింది. ఆ సందర్భంలో ఏకోపవింశత్సభ కూడా జరిగింది. శ్రీ గుడివాడ పేర్రాజు అధ్యక్షత వహించారు.

శ్రీ నిడుముక్కల శ్రీరామమూర్తి నివేదిక సమర్పిస్తూ లలిత కళాకారులకు ప్రోత్సాహ మిచ్చేందుకు పెద్దలతో పరిచయం కలిగించేందుకు యీ సంస్థ ఏర్పాటయిందన్నారు. నాటక ప్రదర్శనలు చిత్రలేఖనం కూడా ఏర్పాటుచేసే వుద్దేశం కలదన్నారు. నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులు-శ్రీయస్. శ్రీ రామమూర్తి, గౌరవ అధ్యక్షులు-శ్రీ గుడివాడ పేర్రాజు, గౌరవ కార్యదర్శి- శ్రీ బయన వీర రాఘవరావు, కార్యక్రమ ఉద్యోగి-శ్రీ అనుమాలశెట్టి శ్రీరాములు.

సమితికి రు 116 విరాళ మిచ్చిన శ్రీరాం భీమ శంకరం గారిని రు 102 ఇచ్చిన శ్రీ రామానుజ బియ్యం మిల్లు వారిని అభినందించారు.

సరస్వతి సంగీత నాట్యమండలి భరత నాట్య ప్రదర్శనలు చేసింది.

భువనగిరిలో మే దినోత్సవం

హైదరాబాదు, మే 5: భువనగిరి తాలూకా కార్మిక సంఘంవారి ఆధ్వర్యాన శ్రీ డి. లక్ష్మయ్య అధ్యక్షతన మే దినోత్సవాలు చక్కగా జరిగాయి. కార్మికుల సభలో మే దినోత్సవానికి కలవు ఇచ్చిందకునీ, చిరకాలంగా పనిలో వుండే వారిని శాశ్వత సిబ్బంది జాబితాలోకి తీసుకోమనీ, ప్రతి ఆదివారం నిర్బంధంగా పని వారికి కలవు ఇప్పించాలనీ, రోజూ 2 విడతలుగా, 8 విడతలుగా పని చేయలు పెట్టాలనీ తీర్మానాలు చేశారు.

హైదరాబాద్‌లోని వజ్రాల గనులు

తిరిగి త్రవ్వకానికి కేంద్ర శాఖ సూచన

న్యూఢిల్లీ, మే 5: కేంద్ర భూగర్భ పరిశోధనశాఖ, పెనుకటి హైదరాబాద్ సంస్థానంలోని వజ్రాల గనులను తిరిగి త్రవ్వించే విషయమై, కొన్ని సూచనలు చేసింది. ఈ ప్రాంతంలో వజ్రాలు లభ్యమయ్యే రాళ్లు పూర్తిగా అంతరించి ఉండక పోవచ్చునని పరిశోధనద్వారా స్పష్టం అయింది.

కేవలం పైపైన త్రవ్వటంద్వారా అందు ప్రయోజనం ఉండదనీ, యీ వజ్రాల రాళ్ళకోసం చాలా లోతు వరకు త్రవ్వవలసి ఉంటుందనీ భూగర్భ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

వజ్రాలధరలు, త్రవ్వకానికి యిబ్బంది లభ్యమైన యంత్రసామగ్రి యీ ద్రవ్యకాలపు ప్రోత్సాహం కల్పిస్తున్నది.

మహబూబ్ నగరంజిల్లాలో అచ్చంపేట, కొల్లాపురం తాలూకాలలో యీ పరిశోధన జరిగింది. కొల్లాపురం తాలూకాలోని కొల్లూరం, అమరగిరి సోమశిల, అచ్చంపేట తాలూకాలోని మద్దిమడుగుపద్ద యిదివరలో వజ్రాల త్రవ్వకం జరిగినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రాంతాల్లో కూలీలకు, వజ్రపు రాళ్ళను కడిగేందుకు కాలవనీరు నీటికి, ఎలాంటి యిబ్బంది ఉండదని గూడా శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు.

కృష్ణాజిల్లా పొదుపు ఉద్యమవ్యాప్తి సంఘం

బందరు, మే 8: జిల్లా ప్రణాళికా అభివృద్ధిసంఘంసమావేశం రేపటివారం జిల్లాలోక్టరు శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. క్రొత్తబావుల త్రవ్వకం ఏర్పాట్లవిషయమై ఆలోచిస్తామని శ్రీ విశ్వేశ్వరరావుకు అధ్యక్షులు హామీ నిచ్చారు.

డి. యస్. పి. శ్రీ కె. రామచంద్రారెడ్డి మద్యనిషేధశాఖ కృషిని వివరిస్తూ నివేదిక చదివారు. శ్రీ కొండారెడ్డి పొదుపు ఉద్యమవ్యాప్తికి జయకరమైన ప్రచారం తెలిపారు.

పొదుపు ఉద్యమం ఇంకా ఎక్కువగా ప్రచారంచేసి ప్రజాసహకారం సంపాందించేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు. దీనికి జిల్లాకలెక్టరు అధ్యక్షులు. శ్రీయుతులు యం. వి. కృష్ణారావు, యం. ఆర్. అప్పారావు, యస్. వి యస్. ప్రసాదరావు, శ్రీమతి యస్. సీతారామమ్మ సభ్యులు.

గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘం

గుంటూరు, మే 4: తాలూకాగ్రంథాలయ సంఘ సభ్యులు గత వారం శ్రీ ఎం. ఉపేంద్రశర్మ అధ్యక్షతన సమావేశమై తాలూకాలోని గ్రంథాలయాలచరిత్రను సేకరించి ఒక పుస్తక రూపంలో ప్రకటించాలని తీర్మానించారు.

పైపుస్తకప్రచురణకు అవసరమైన సమాచారాన్ని సేకరించేందుకు దీనిలో సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు. శ్రీయుతులు ఎం. ఉపేంద్రశర్మ, టి. లక్ష్మయ్యగుప్త, జి. వీరాంజనేయులు, టి. వెంకటేశ్వరరావు.

గ్రంథాలయోద్యమానికి శ్రీగాడిచర్ల హరిసర్వోత్తమరావు చేసిన సేవను ప్రభుత్వం, వారిని సన్మానించాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

గుంటూరు న్యాయవాదుల సంఘం

గుంటూరు, మే 1: స్థానిక న్యాయవాదులసంఘం నేడు సమావేశమైనది. ఈ ఏడాది కార్యనిర్వాహక కర్తానికి ఈ క్రింద సభ్యులు ఎన్నికైనారు: శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు - అధ్యక్షుడు, కుమారి పి. లీలావతి, శ్రీ ఎస్. సుబ్బయ్య- కార్యదర్శులు, శ్రీయుతులు ఎస్. సీతారామయ్య, పి. కోటయ్యనాయుడు, ఎమ్. వెంకటేశ్వర్లు, కె. నాగేశ్వరరావు, జి. నరసింహదాసు- సభ్యులు. శ్రీ ఎస్. వెంకటరత్నం- గ్రంథాలయాధికారి.

నీటికుళాయి చెరువుల మరమ్మతు

బందరు, మే 4. పురపాలక సంఘం ఇటీవల శ్రీ కె. నరసింహారావు అధ్యక్షతన సమావేశమై 1957-58 లో చెరువులు పరిశుభ్రం చేసేందుకు రు 8 వేలు, కాలువలు బాగుచేయడానికి రు 8 వేలు, నీటికుళాయిలు, పారుదలగొట్టాలు సరియైనస్థితిలో వుంచేందుకు రు 2800, లారీ మరమ్మతుకు రు 800 మంజూరు చేశారు. కృష్ణాపుష్కరాలకు రు 500 విరాళం ప్రకటించారు. (స్వ. వి.)

శ్రీకాకుళంజిల్లా పంచాయతీ అధ్యక్షులు

శ్రీకాకుళం, మే 3: జిల్లా పంచాయతీల అధ్యక్షుల మహాసభను మే నెల చివరి వారంలోజరపాలని అభ్యర్థన సంఘ సభ్యులు శ్రీ పి. పంగంనాయుడు అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు.

మహాసభను రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు చేత ప్రారంభింప చేయాలనీ, మంత్రులు శ్రీయుతులు సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, వల్లూరి బసవరాజులనూ, శ్రీ గౌతు లచ్చన్నను ఆహ్వానించాలని విజ్ఞప్తి యించారు. (స్వ. వి.)

బ్రిటన్‌కు మలయా దూరం కావచ్చు

కన్సర్వేటివ్ మండలి నివేదిక

లండన్, మే 5: స్టెర్లింగ్ ప్రాంతంలోని అవసరాలను తీర్చకపోతే, బ్రిటన్‌తోగల సంబంధాలను మలయా త్రెంచుకొని, అమెరికా, భారత, ఇండోనీషియా, జపాన్, సైగా, రష్యా దేశాలను ఆర్థిక సహాయం చేయమని కోరవచ్చునని కన్సర్వేటివ్‌పక్ష కామన్వెల్తుమండలి నివేదికలో పేర్కొన్నారు. కన్సర్వేటివ్‌పక్ష విభాగాలని ఈ మండలే రూపొందిస్తుంది.

అమెరికానుండి సహాయంపొందడం ఉచితమే కాని కాలంలో పథకం అమలులో ఉన్నందువల్ల ఈ సహాయం రాకపోవచ్చునట. మలయాలో అమెరికా కొంత పెట్టుబడి పెట్టింది కాని దీనిని అధికంచేస్తారా అన్నది అనుమానమనీ, భారత, ఇండోనీషియాలు చేయగలిగేది ఏమీ లేదనీ, సైగా, రష్యాలు సహాయం చేయవచ్చుననీ, ఐతే, పెకింగ్‌కు ఉపద్రవకారి రాజ్యంగా మలయా ఉండదనీ యీ నివేదికలో పేర్కొన్నారు. సైగా, యీ దేశాల సహాయాన్ని ప్రస్తుతం మలయా-ప్రభుత్వం తిరిగి చెల్లించేస్థితిలో లేదన్నారు. ఇప్పటినుండి 1960 వరకూ మలయాకు 185 కోట్ల మలయా డాలర్లు కావాలనీ, వీటిలో నూరుకోట్లను తానే సంపాదించుకోగలమని మలయా భావిస్తోందనీ అన్నారు.

ఇరవై సంవత్సరాలలో తీర్చేటట్లు మలయాకు కామన్వెల్తు రాజ్యాలు ఐదు కోట్ల పౌనులను బుణం ఈయాలని ఈ సంఘం సూచించింది.

కాశ్మీర్‌పై యుద్ధం బ్రిటన్‌వల్ల ఆగిందట!

లండను, మే 4. బ్రిటను యోత్పాటు చేసిన కామన్వెల్తులో సభ్యత్వం ఉండడంచేత, కాశ్మీర్ సమస్యపై భారత, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం చెలరేగలేదనీ, ఈ దేశాల మధ్య సన్నిహిత సంబంధాన్ని కలుగచేయడంలో బ్రిటను ఇంకా సహాయం చేయవచ్చుననీ కన్సర్వేటివ్ మండలి నివేదికలో పేర్కొన్నారు.

కామన్వెల్తు రాజ్యాల మధ్య కన్పించే విభాజన సమస్యలు పరిష్కరించడానికి కామన్వెల్తు విచారణ పరిష్కార సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఇదివరలో కోరుచించారు. కాని, కాశ్మీర్ విషయంలో భద్రతామండలి తీర్మానాలను భారత దేశం ఉల్లంఘించినట్లే ఈ పరిష్కార సంఘం నిర్ణయాలను కూడా అమోదించక పోవచ్చునని

కంచిపల్లె ప్రాథమిక పాఠశాల భవనం

పి. రంగారెడ్డి ప్రారంభోత్సవం

గిద్దలూరు, మే 6: సమాజ అభివృద్ధిశాఖ యూజమాన్యాన కంచిపల్లె గ్రామంలో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. డి. తిలరంగారెడ్డి గతవారం ప్రారంభోత్సవం జరిపారు.

సభకు సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షత వహించారు.

గ్రామ పంచాయితీ సంఘం తరఫున అధ్యక్షుడు శ్రీ వి. పి. రంగారెడ్డి మంత్రికీ, కాంగ్రెసు కార్యదర్శికీ సన్మానపత్రాలు సమర్పించారు. సమాజ అభివృద్ధి శాఖోద్యోగి శ్రీ జి. ఆదినారాయణరెడ్డి నూతనంగా నిర్మించిన పాఠశాల భవనానికి రు 6000 వ్యయపరిచారనీ, ఇందులో సగం గ్రామీణులు భరించారనీ వివరించారు.

మంత్రికి గ్రామస్థులు ఒక వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో ఒక గ్రంథాలయాన్ని నెలకొల్పాలనీ, ప్రస్తుతం ఉన్న చెరువుకు మరొక తూము వేయించాలనీ, కర్మకారసహకార సంఘాన్ని ఏర్పాటుచేసి వోళ్ల పరిశ్రమను అభివృద్ధిపరచాలనీ కోరారు వినతిపత్రంలో కోరారు.

శ్రీ సంజీవయ్య గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపట్ల తమ హర్షం వెలిబుచ్చారు. వ్యవసాయం, గృహపరిశ్రమలను ప్రోత్సహించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన గ్రామీణులకు సలహా చెప్పారు. శ్రీ రంగారెడ్డి తమ ప్రసంగంలో ప్రజలు, శ్రేయోభిలాషులతో అభివృద్ధి ప్రణాళికల నిర్వహణకు తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు. స్వ. వి.

ఒంగోలు - కోనపల్లె మధ్య కంకరరోడ్డు అవసరం

గిద్దలూరు, మేం: పిటకాయగుల్ల లోయ ప్రాంతంలో రహదారుల సౌకర్యాలు సక్రమంగా లేనందువల్ల, ఒంగోలునుంచి వేసిన మట్టిరోడ్డుకు వెంటనే కంకర వెయ్యాలనీ, జాతీయ విస్తరణ ప్రణాళికశాఖ అధ్యక్షుడు కోమరోలు, పిటకాయగుల్ల గ్రామాలలో మాధ్యమిక పాఠశాలలను, చికిత్సాలయాలను నెలకొల్పాలనీ ఇటీవల అక్కపల్లె గ్రామంలో జరిగిన బహిరంగసభలో పరిసర గ్రామీణులు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

సభను ఆంధ్రప్రదేశ్ సంక్షేమ శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభించారు. రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

మంత్రి తమ ప్రారంభోపన్యాసంలో, వెనుకబడిన ప్రాంతాలలో రహదారుల సౌకర్యాలను, తదితర అభివృద్ధిపనులను అమలుజరపటాని ప్రభుత్వం తప్పకుండా కృషి చేయగలదని హామీ ఇచ్చారు. సభాధ్యక్షుడు, ఈ ప్రాంతంలోని కోల్లు అభివృద్ధికి జిల్లా అధికారులతో కూడాడి తమ సంవత్సరం రు 80 వేలు మంజూరు చేయించామనీ ప్రజలుకూడా ఇతోధికంగా సహాయం చేయాలనీ కోరారు. లోక్ సభ్యుడు శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డికూడా ప్రసంగించారు.

మంత్రి శ్రీ సంజీవయ్య శ్రీయుతులు పి. రంగారెడ్డి, చెగిరెడ్డి బాలిరెడ్డి, అదిల్ షేక్ (జిల్లా ప్రణాళికాశాఖాధికారి), ఆర్. సి: మాణిక్యం (జిల్లా బోర్డు ప్రత్యేకోద్యోగి), డి. పాండురంగారెడ్డి (జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు) ప్రభృతులు వింటరాగా కంభం తాలూకాలో పర్యటించారు. (స్వ. వి.)

శంకరభగవత్పాదుల మూర్తికి కనకాభిషేకం

కాంచీపురం, మే 4: కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్యస్వాములవారి మఠంలో శ్రీ ఆదిశంకర భగవత్పాదులవారి మూర్తికి యివాళ కనకాభిషేకం జరిగింది. ఈ రోజు శంకర జయంతి. ఈ ఉత్సవాలు ఏప్రిల్ 22న రుద్రప్రతిష్ఠతో ప్రారంభం అయినాయి.

కిష్టంసెట్టిపల్లి గ్రంథాలయం

సంక్షేమ శాఖామంత్రి ప్రారంభోత్సవం

గిద్దలూరు, మే 8: సమాజ అభివృద్ధిశాఖ ఆధ్వర్యాన కిష్టంసెట్టిపల్లె గ్రామంలో నిర్మించిన గ్రంథాలయ భవనానికి సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రారంభోత్సవం జరిపారు.

సభకు శాసనసభ్యుడు శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవయ్య తమ ప్రసంగంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు సంపన్నులు తోడ్పడాలనీ, ప్రభుత్వంకూడా ఇతోధికంగా ధనసహాయం చేయగలదనీ అన్నారు. అభివృద్ధి పనుల నిర్వహణకు కేవలం ప్రభుత్వం మీదనే ఆధారపడక ప్రజలుకూడా ఉద్యోగులతో సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. సభాధ్యక్షుడు మాటాడుతూ గ్రంథాలయ భవనాన్ని నిర్మించుటలో గలిగి సందు కు గ్రామస్థులను అభినందించారు.

శ్రీ కె. తిరుమలరావు వందనసమర్పణం చేశారు. స్వ. వి.

కాకినాడ పురపాలక కార్మికుల కరువు భత్యం

కాకినాడ, మే 1: పురపాలక సంఘ కార్మికులు - శ్రీ బండి అప్పన్న అధ్యక్షతను సమావేశమై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువు భత్యం పెంచినట్లుగానే, తమకు కూడా మరొక రు 6 అధికంగా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

గత రెండు సంవత్సరాలుగా పురపాలక సంఘ కార్మికులకు దుస్తులు సరఫరా చెయ్యవందున అవి వెంటనే ఇప్పించాలనీ, పట్టణ పారిశుధ్య శాఖలో మరికొంతమంది కార్మికులను నియమించాలనీ, బియ్యం ధరలు విపరీతంగా పెరిగినందున ప్రభుత్వం వెంటనే చౌక విక్రయశాలలు నెలకొల్పి కుంచం రు 1-4-0 మించకుండా విక్రయించాలనీ సమావేశంలో కోరారు.

కాకినాడలో ఉర్దూ సాహిత్య సంఘ స్థాపన

కాకినాడ, మే 1: పట్టణంలోని ముస్లిమ్ ప్రముఖులు నిన్న జనాబ్ లాల్ మహమ్మద్ సాహెబ్ అధ్యక్షతను సమావేశమై, ఉర్దూ సాహిత్యాభివృద్ధికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు.

సమావేశానికి హాజరైనవారిలో శ్రీయుతులు మహమ్మద్ అపదుల్లా, మహమ్మద్ ఇస్మాయిల్, ఎస్. ఎస్. కె. దురాని, మహమ్మదాలీ అక్బర్ ప్రభృతులు హాజరయ్యారు.

శ్రీ అక్బర్ రాష్ట్రంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలల పరిస్థితులను వివరించి, వాటి అభివృద్ధికి ప్రభుత్వం సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నదన్నారు. శ్రీయుతులు ఎస్. కె. మెహిదీక్, మున్షీ అహమ్మద్ షరీఫ్ ప్రభృతులు కూడా మాట్లాడారు.

ఉర్దూ సంస్కృతి అభివృద్ధికోసం విద్యావిషయిక సంఘాన్నీ, నాటకమండలినీ, గ్రంథప్రచురణ మండలినీ కూడా ఏర్పాటు చెయ్యాలని సమావేశంలో నిర్ణయించారు.

తూ.గోదావరిఉపాధ్యాయ సంఘ వార్షికోత్సవం

కాకినాడ, మే 2: తూర్పుగోదావరి జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ వార్షికోత్సవము రామచంద్రపురం తాలూకా ఊలపల్లి గ్రామంలో మే 10, 11, 12 తేదీలలో జరుగుతుందని అధ్యక్షుడు శ్రీ కొంపెల్ల పేరన్నదొరి ప్రకటిస్తున్నారు. వార్షికసమావేశంలో రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు పాల్గొంటారనికూడా ఆయన తెలియపరుచుతున్నారు. (స్వ. వి.)

కేరళ ఉపాధ్యాయులకు గృహవసతి

తిరువనంతపురం, మే 4: రెండవ పంచవర్ష ప్రణాళికలో ఉపాధ్యాయులకు ఇళ్ళు కట్టించే నిమిత్తం ఒక పథకం తయారుచేసి మంజూరు చేసింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో యిందుకు 2 లక్షలు కేటాయించారు.

ఏప్రిల్ 30 న ముద్రాసు శాసనసభ సభాపతిగా ఎన్నికైన జాతీయ. కృష్ణారావును సభ్యులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ప్రతిపక్షనాయకులు శ్రీ వి. కె. రామస్వామి మొదలియారు సత్కరించి సభాధిపతి పీఠానికి తీసుకువెళ్లారు.

అణుశక్తి సద్వినియోగ సమస్యలు చర్చించిన మాస్కో, శాస్త్రజ్ఞుల సమావేశం: ఇందులో భారత శాస్త్రజ్ఞులు ప్రొ॥ శంకర్, అమెరికా శాస్త్రజ్ఞుడు ప్రొ॥ ఆలెన్, రష్యా శాస్త్రజ్ఞుడు ప్రొ॥ నీటాలియూబాన్ మొదలైనవారు పాల్గొన్నారు.



కేరళ ధార్మికశక్తి ప్రభావానికి లోనైన బంగారంతో పుట్టబురుపు రోగికి చికిత్స సౌకర్యాలని క్రీడి (అమెరికా) పరిశోధనాలయంలో ప్రయత్నం జరుగుతోంది. ముందున్న సీసపుతొట్టిలోనుంచి ఆ బంగారపు శుద్ధను పొడుగైన పట్టకారుతో పైకెత్తుతున్నారు.

ఉర్లాం, సారవకోట విస్తరణ కేంద్రాలు

శ్రీకాకుళం, ఏప్రిల్ 30: సరవన్న పేట తాలూకా ఉర్లాం గ్రామంలోను పాతపట్నం తాలూకా సారవకోట గ్రామంలోను జాతీయవిస్తరణ కేంద్రాలను నిన్న జిల్లా కలెక్టరు ప్రారంభోత్సవం జరిపారు.

ఉర్లాం కేంద్రం ప్రారంభోత్సవ సభకు శాసనసభ్యుడు శ్రీ ఎస్. జగన్నాథం అధ్యక్షత వహించారు. జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ ఎస్. వి. ఎస్. సుబ్రహ్మణ్యం ద్వితీయ ప్రణాళిక సమీక్షయ్యేవరికి జిల్లాలో అమలు జరిగే అభివృద్ధి పనులను వివరించారు. ఈ పనుల నిర్వహణకు ప్రజలు కూడా ధనరూపేణా, శ్రమదానరూపేణా సహాయపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు, శ్రీయుతులు పి. రాజారావు, జి. ఎల్. నాయుడు, కె. లక్ష్మీనారాయణ, కె. పైడి గోవిందరాజులునాయుడు ప్రభృతులు కూడా ప్రసంగించారు.

సారవకోట కేంద్రం ప్రారంభోత్సవ సభకు శాసనసభ్యుడు శ్రీ ఎల్. ఎల్. దాసు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బి. రాజగోపాలరావు, బి. యజ్ఞేశ్వరశాస్త్రి, సి. జగన్నాథం, కె. సుబ్బారావు మొదలైనవారు ఉపన్యసించారు.

పాతపట్నం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. జగన్నాథం వందన సమర్పణం చేశారు. (స్వ. వి.)

పుల్లేటికుర్రు గ్రామనాయిక శిక్షణ శిబిరం

ముంగండి, మే 1: జాతీయ విస్తరణ శాఖ యూజమాన్యాన పుల్లేటి కుర్రు గ్రామంలో గత నెల 27 న జేరిన గ్రామ నాయికల శిక్షణ శిబిరానికి అమలాపురం సబ్ కలెక్టరు శ్రీ పి. హెచ్. వి. సుబ్బారావు ప్రారంభోత్సవం జరిపారు. శిక్షణ నాలుగు రోజులు సాగింది.

మొదటి రోజున జరిగిన సభలో శ్రీ సుబ్బారావు గ్రామాభ్యుదయ కార్యక్రమాలలో మహిళలు నిర్వహించవలసిన పనులను వివరించారు. అభివృద్ధి శాఖోద్యోగి శ్రీ పి. పాపారావుకూడా ప్రసంగించారు. రెండవరోజు ఉదయం శిక్షణ పొందుతున్న మహిళలు శ్రమదానంచేసి గ్రామవీధులను శుభ్రపరిచారు. సభకు శ్రీమతి బాలా త్రిపురసుందరి అధ్యక్షత వహించారు. మహిళా సంక్షేమశాఖోద్యోగి కుమారి ఎ. సక్కుబాయి "స్త్రీజనాభ్యుదయం—ప్రభుత్వ తోడ్పాటు" అనే విషయాన్ని గూర్చి ప్రసంగించారు. శ్రీమతి శ్రీపాద కుసుమకుమారి కూడా మాట్లాడారు.

మూడవ రోజు సభకు శ్రీమతి ఎం. కమలమ్మ అధ్యక్షత వహించారు. శ్రీమతి అద్దేపల్లి విజేకానందాదేవి "గ్రామాభ్యుదయ పనులలో మహిళల పాత్ర"ను గూర్చి వివరించారు. నాలుగవ రోజున శ్రీ పి. జగన్నాథశాస్త్రి అధ్యక్షతను సభ జరిగింది. కుమారి కె. శాంతాదేవి, శిబిర నిర్వహణకు తోడ్పడిన వారికి కృతజ్ఞత తెల్పారు. శ్రీమతి విజేకానందాదేవి, గృహాలంకరణ, పిల్లల పెంపకం మొదలైన విషయాలపై ప్రసంగించారు. జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ ఎస్. సత్యనారాయణ కూడా మాట్లాడారు.

శిబిరంలో 48 మంది స్త్రీలకు శిక్షణ లభించింది. ప్రతి రోజు రాత్రిపూట వినోద కార్యక్రమాలు నిర్వహించారు. నాట్యప్రదర్శన నిర్వహించి ఇద్దరు బాలికలకు, పాట కచేరీ చేసిన ముగ్గురు బాలికలకు బహుమానాలు పంచిపెట్టారు.

హిందూపురం పదానోపాధ్యాయునికి సన్మానం

హిందూపురం, మే 8: ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయి పదవి నుంచి విరమిస్తున్న శ్రీ పి. హెచ్. కృష్ణమూర్తికి సౌరులుంపక్కోరంచేశారు.

శ్రీ గురుర్భాక ప్రార్థన చేశారు. శ్రీ సోమాద్రి కృష్ణమూర్తి శాస్త్రులు శ్రీ సరసా వధానులు ఆశీర్వదించి నూతన వస్త్రాలు సమర్పించారు. శ్రీ పైపాని సూర్యనారాయణ ప్రసంగించి పుష్పాలతో సన్మానించారు. శ్రీ కె. ఎ. కృష్ణమూర్తి మాట్లాడుతూ పాఠశాలకు వారు చేసిన సేవలను ప్రశంసించారు. పూర్వ విద్యార్థులు టి. వి. బసవరాజు కె. సి. నుణ్, గురుర్భాక కృష్ణయ్య ప్రసంగించిన తర్వాత శ్రీ కృష్ణమూర్తికి రజతపాత్రతో సత్కారంచేశారు. శ్రీయం. ఎ. సంజీవాచార్యులు, ఇతర విద్యార్థులు ప్రసంగిస్తూ శ్రీ కృష్ణమూర్తి ప్రతిభా విశేషాలు నుడివారు.

శ్రీ నూరా లక్ష్మీనారాయణ వందన సమర్పించారు.

చల్లని పానీయానికి దీన్ని వాడి చూడండి!

'ఓవల్‌టైన్' విజయగా పేద దీర్ఘ అద్భుతమైన చల్లని పానీయము! ఇల్లైన వాంటోగాని, పాలు నీళ్ళలోగాని, "ఓవల్‌టైన్" పేస్, అది కలిపి పోయేవరకు దాన్ని కదపండి.

అప్పుడు మీకు చల్లని రుచికరమైన పానీయం తయారవుతుంది. అందులో 'ఓవల్‌టైన్' లోని పరిశుద్ధమైన ఆహార ద్రవ్యముల యొక్కయు, ఔషధమైన పదార్థముల యొక్కయు గుణము నిలిచి వుంటుంది!



విలోనో శీతలమైన ఓవల్‌టైన్ అమెరికా కాండీపం వినండి. (హాండీ. 41.72 మీటర్లు) శనివారములు రాత్రి 8 నుంచి 8-30 గం. ల (ఇండియన్ - 9520 కిలో సైకిల్సు. 31 మీటర్లు) ఆదివారములు రా. 8 నుంచి 8-30 గం. ల.

ప్రతి డబ్బాలో ఆరోగ్యం వున్నది

ఓవల్‌టైన్

డిస్ట్రిబ్యూటర్లు:
గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్

IV.56

అనేకమైన రంగులలోను మరియు సుందరముగా నేయబడిన నమూనాలలోను దొరకుచున్నవి

సన్‌ఫ్రెజ్

calicloth

కేలికాట్

పాప్లినులు

కేలికో మిల్స్, అహ్మదాబాద్ వారి యొక్క నాణ్యమైన వస్త్రము

ఈ పేసవికి.....



ఓరియంట్
ఆల్ పర్పస్ ఫేన్
టేబిల్ వంకా
గోడ బ్రాకెట్ వంకా
కాబిన్ మరియు సీలింగ్ వంకా
ఎయిర్ సర్క్యులేటర్
ఈ పదుపాయాలు అన్నీ కలిసి ఏకంగా తయారైన ఒక క్రొత్త డిజైను
ఇవన్నీ, రూ. 70/-
పక్షపాత మ్యూట్ నాదికత్వమును అందచేసు. మాత్రమే



ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, 6. గోర్ బిబి లేన్, కలకత్తా.11.
డిస్ట్రిబ్యూటర్:
మెసర్సు: హిందూస్థాన్ డీలర్సు లిమిటెడ్, 4. స్ట్రింగర్ వీధి, మద్రాసు.
టెలిగ్రాం: DEAL HIND ఫోన్: 2658.

పుస్తకాల అమ్మకానికి ప్రభుత్వ దుకాణాలు

కేరళ ప్రభుత్వ నిర్ణయం

తిరువేంద్రం, మే 4: పాఠ్యపుస్తకాల అమ్మకానికి కొన్ని దుకాణాలను పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ, తిరువాన్కూర్, కొచిన్ ప్రభుత్వం కొన్ని సంవత్సరాలుగా అమలు చేస్తున్న పాఠ్యపుస్తక ప్రచురణను కేరళ ప్రభుత్వంకూడా కొనసాగిస్తుందనీ కేరళ ప్రభుత్వం ప్రకటించింది.

ఇదివరలో పుస్తకాలను ప్రభుత్వమే ప్రచురించినా అమ్మకం మాత్రం అనుమతిపొందిన విక్రేతల ద్వారా సాగేది. ఇంగుకు ఈ విక్రేతలకు ప్రభుత్వం నూటికి పదిగూపాయలు కమీషన్ ఇచ్చేది. ఈ విధానాన్ని 1957-58 లో కూడా అనుసరిస్తారు. ఈ అమ్మకానికి శాశ్వతమైన ఏర్పాటుగా జిల్లా విద్యాశాఖాధికారులు లేదా కేంద్రాలలో దుకాణాలను నెలకొల్పడం మంచిదని ప్రభుత్వం భావించింది. ఈ దుకాణాలనుండి పాఠ్యాంశాలు ప్రధానోపాధ్యాయులు పుస్తకాలనుకొని, విద్యార్థుల సహకార సంఘాల ద్వారా అమ్ముతారు. ఇదివరలో వ్యాపారులకిచ్చే పదోవంతు కమీషను ను ఈ సహకార సంస్థలకే ఇస్తారు. ఈ విధానాన్ని 1958-59 నుండీ అమలు చేస్తారని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. వ్యాపారులతోపాటు, 1957-58 లో ప్రభుత్వం నెలకొల్పే దుకాణాలలోకూడా పుస్తకాలను అమ్ముతారని ఇంగులో తెలిపారు.

కేరళ ప్రజాపక్షం రద్దు

కేరళ ప్రజాపక్షాన్ని రద్దుచేయాలని కుడుగు కార్యవర్గం తీర్మానించింది. నిత్య సంప్రదాయం కాంగ్రెసుతీరుబాటు దాల్లు ఈ పక్షాన్ని ఏర్పాటు చేశారు.

మంత్రులకు సలహా సంఘాలు

డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ సూచన

మదరాసు, మే 5: మంత్రులకు సలహా ఇచ్చేందుకు సలహా సంఘాలు వుండాలనీ, ప్రభుత్వం వారిని సంప్రదించి పనిచేస్తూ వుండాలనీ ప్రభుత్వం వారిని సంప్రదించి పనిచేస్తూ వుండాలనీ డాక్టరు ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ సూచించారు.

ఎగువ సభలో నిన్న సాయంత్రం గవర్నరు ప్రసంగం గూర్చి మాట్లాడుతూ ఆహార విధానంలో రాష్ట్రాలకు కేంద్రానికి సదభిప్రాయత లేకపోవటం వల్లనూ, ఏకీకరణంలో ఏమి జరుగుతుందోనని భూస్వాములు నిత్య భీతితో వున్నందువల్లనూ ఆహారోత్పత్తి మందగించిపోయిందని డాక్టరు మొదలియార్ అన్నారు. సభకు ఉపాధ్యక్షుడు శ్రీ అల్లాపిచ్చయ్ అధ్యక్షత వహించారు.

శ్రీ కె. గాలసుబ్రహ్మణ్యం ముదరాసు ప్రభుత్వం చేసిన భూమిశాసనాలు పక్షపాతంగా వున్నాయన్నారు. శ్రీ వి. కె. పళనిస్వామి గౌండర్, శ్రీ టి. పురుషోత్తం, శ్రీమతి కె. జాలాజథమ్, డాక్టరు టి. వి. శివానందం, ఎ. సుబ్రహ్మణ్యం, తుర్పులో పాల్గొన్నారు.

హైదరాబాదు ఆరోగ్యవస్తు ప్రదర్శన మందిరం

హైదరాబాదు, మే 5: హైదరాబాదు పబ్లిక్ గార్డెన్సులోని ఆరోగ్య వస్తు ప్రదర్శన మందిరానికి ఏప్రిల్ లో దాదాపు 28 వేల మంది వచ్చారు.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambha Prasad.